డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ

సామాజిక సాధికారత ఉత్సవాలు

ఏప్రిల్ 5 నుండి 14 వరకు, 2025




14-04-2025

స్మారక ఉపన్యాసం

అంబేద్కర్ సమకాలీన దర్శనం

డా. కత్తి పద్మా రావు



The Vision

Dr. B.R. Ambedkar's social philosophy of education as a means of creating an egalitarian society is the vision of this University. Access to relevant quality education and training programmes for diverse sections of society with a focus on hitherto deprived sections at lower costs by using the modern technologies in teaching-learning processes as well as in administrative and support services is the goal of this University. The University programmes aim at making education and training instruments for living and for making a living.

The Mission

- Enrichment of on-going academic programmes
- Competency building through education and training programmes
- Interactive individual based teaching learning processes;
- Reliable and credible student evaluation systems;
- Result oriented, accountable and transparent administrative and logistic support systems; and
- Research, innovation, training and networking for system development and staff development.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

14 ఏప్రిల్, 2025న జరిగే మహాసభ

స్మారక ఉపన్యాసం

అంబేద్కర్ సమకాలీన దర్శనం

డా॥ కత్తి పద్మారావు

డా॥బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

14 ఏప్రిల్, 2025న జరిగే మహాసభ

స్మారక ఉపన్యాసం

అంబేద్కర్ సమకాలీన దర్శనం

గౌరవనీయులైన డా॥బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ బహుముఖ మేధావి ఆచార్య ఘంటా చక్రపాణి గారికి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ ఎల్.విజయకృష్ణా రెడ్డి గారికి, విశ్వవిద్యాలయ డైరెక్టర్‌లకు, డీన్స్, అధ్యాపకులకు, అధ్యాపకేతర ఉద్యోగులకు నమస్సులు. తమరు ఎంతో అభిమానంతో డా॥బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 14-4-2025న స్మారకోపన్యాసానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ దార్శనికుడు. సమకాలీన దర్శన ప్రబోధకుడు, సామాజిక సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రనిధి. ప్రపంచ తత్త్వవేత్తలైన సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, వాల్టేర్, రూసో, కార్ల్‌మార్క్స్ లతో సాటైన మేధో సంపన్నుడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రపంచంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, దేశాలు, సంస్థలు ఆయన జయంతి చేసుకోవడం భారతీయులకు గర్వకారణమైన విషయం. డా॥బి.ఆర్.అంబేద్కర్ విశ్వజనీన భావకుడు. మానవతా దార్శనికుడు. స్త్రీ విముక్తి ప్రదాత. రాజకీయౌద్యమ నిర్మాత, సాంస్కృతిక విప్లవ సమరయోధుడు. ప్రపంచం గర్వించదగిన అద్వితీయ ప్రజ్ఞాశాలి. ఆయన జ్ఞాన తృష్ణ అపారమైనది డా॥బి.ఆర్.అంబేద్కర్ లౌఖిక ప్రజాస్వామిక, సామ్యవాద దార్శనికుడు. స్వేచ్ఛ స్వాతంత్ర్య భావన ప్రజ్వలనుడు. వాదన,

ప్రతివాదన, తాత్విక జిజ్ఞాసా తపస్వీ. నిరంతర అధ్యయనశీలుడు. కరుణ, ప్రేమల శిఖరం. సంస్కృత, ఆంగ్ల, మరాఠీ, జర్మనీ, ఫ్రెంచ్ వంటి బహు భాషా కోవిదుడు. బుద్ధుడు, కబీరుడు, మహాత్మఫూలేల సాంస్కృతిక విప్లవ వారసుడు. ఆధునిక ప్రత్యామ్నాయ, దార్శనిక, సిద్ధాంతాల నిర్మాణకర్త. వారి జయంతికి నన్ను స్మారకోపన్యాసం చేయమన్నందుకు కృతజ్ఞతలు.

మిత్రులారా!

ఇది అంబేద్కర్ యుగం. ఇది అంబేద్కర్ సామాజిక రాజకీయ యుగం కూడా. అంబేద్కర్ ప్రభావం సామాజిక రంగాల్లో నిరంతరంగా ప్రతిఫలిస్తుంది. ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను చదవవలసిన అవసరం ఉంది. ఆ విద్యార్థికి చిన్నతనంలోనే ఒక జీవన శిల్పం ఏర్పడుతుంది. ఒక వ్యక్తిత్వం ఏర్పడుతుంది. ఏ మనిషికైనా వ్యక్తిత్వం ముఖ్యం. కులరహిత వ్యక్తిత్వం వల్ల సెక్యులర్‌గా మనిషి రూపొందుతాడు. మనిషిలో దాగున్న ప్రతిభ అధ్యయనంతోనే పదును తేరుతుంది. అంబేద్కర్ చదువు వల్లే తన్ను తాను సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించగలిగారు. అంబేద్కర్ జీవితంలోని రెండవ కోణం సామాజిక విప్లవం, అంబేద్కర్ భారత సమాజంలో ప్రధాన వైరుధ్యంగా కులాన్ని గుర్తించాడు. ఈ కులాన్ని నిర్మూలించడానికి ఆయన సామాజిక శాస్త్రీయ సిద్ధాంతాలు రూపొందించాడు. ఈ సిద్ధాంతాలను చాలాకాలం మార్క్సిస్టులు పట్టించుకోలేదు. ఇటీవల కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘాలు, కుల నిర్మూలనా సమితులు పెట్టి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న దశలో అంబేద్కర్ అధ్యయనం మరింత అవసరమైనది.

ప్రపంచ దార్శనికుల్లో అంబేద్కర్ అద్వితీయమైన నాయకత్వ లక్షణాలు కలిగినవాడు. విద్య ద్వారా ఇంత ఎత్తుకు ఎదిగినవాడు మరొకరు లేరు. తన్ను తాను నడిపించుకున్న వారిలో అంబేద్కర్ శిఖరాగ్రంలో నిలబడ్డారు. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వం గురించి మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ..

Dr. Ambedkar's was a multi faceted and multi - dimensional personality. His goal was upliftment and liberation of the supressed humanity from slavery, ignorance, poverty and humiliation. His cogent thoughts and action plan were based on indepth research into existing problems. His writings and speeches delve deep into the social, economic and political history of India and have contributed to the understanding of the Indian society and polity. He being a social thinker his ideas on socio - political - religious and economic problems such as Caste, evil of rigid caste system, pernicious proctice of untouchability, poverty, liberation of oppressed classes and legal remedies are characteristically his own.

డా॥ బి. ఆర్. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రభాశించడానికి కారణం ఆయన నిరంతర అధ్యయనం. కొందరు వ్యక్తులు మానసిక వ్యవస్థల్లోని రుగ్మతలను తొలగించడానికి ప్రయత్నిస్తే, కొందరు సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగించడానికి కృషి చేస్తారు. అందుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల అధ్యయనం చాలా అవసరం. దానికి వివిధ విశ్వవిద్యాలయాల్లో చదవవలసి ఉంటుంది. పరిశోధనా పత్రాలు తయారు చేయవలసి ఉంటుంది. అందుకు మన మానసిక స్థితుల్లో ఉన్న అనేక భావాలను మనం మార్చుకోవలసి ఉంటుంది. నిజానికి ప్రతి మనిషి మానసిక స్థితి ఎక్కువగా తాను పెరిగిన వాతావరణం నుండి జనిస్తుంది. ఆ వాతావరణానికి భిన్నమైన వాతావరణంలోకి వెళ్ళగలిగిన మానసిక స్థైర్యాన్ని విద్య, పరిశోధనే మనకు అందిస్తాయి. ఆ విద్య పరిశోధన నుండి

సామాజిక శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారు. సామాజిక శాస్త్రం నిరంతరం మారుతూ ఉంటుందని మనం భావించాల్సి ఉంటుంది. **ఒక రోజున 'వర్ణం' నిజమని నమ్మేవాళ్ళు, రానురాను ఈ 'వర్ణం', 'కులం' ఒకనాడు సృష్టించబడ్డాయే కాని ఇవి నిజం కాదని ఇప్పుడు నమ్ముతున్నారు. కొన్ని కులాలకు కొన్ని వర్ణాల కట్టుబడులను అధిగమించినప్పుడే మనం ప్రపంచ విద్యను అధ్యయనం చేయగలుగుతాము.**

భారతదేశంలో కులం చట్రం నుండి చాలా మంది బయటకు రాలేక దేశ నాయకులు, ప్రపంచ మేధావులు కాలేకపోయారు. భారతదేశం నుండి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదగడానికి కారణం 1913లోనే ఆయన ఉన్నత చదువుల కోసం న్యూయార్క్ వెళ్ళగలిగారు. కొలంబియా విశ్వవిద్యాలయానికి ఆయన 'ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా' అనే గ్రంథాన్ని సమర్పించగలిగారు. ఇక ఆయన పరిశోధనలు నిరంతరం సాగాయి. 'ఇంగ్లాండ్‌లోని స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్'లో పరిశోధనా విద్యార్థిగా చేరి డాక్టరేట్ పొందారు. ఈ అధ్యయనం వల్ల ఆయన కులం, అస్పృశ్యత, లింగవివక్ష, మతమౌఢ్యాలన్నింటినీ ఎదిరించగలిగాడు. ఆల్టర్నేటివ్ ఫిలాసఫీని, ప్రత్యామ్నాయతత్వాన్ని రూపొందించగలిగాడు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ అత్యున్నత దశకు వెళ్ళడానికి, ప్రపంచ మానవునిగా ఎదగడానికి ప్రతికూల అంశాల నుండి, అనుకూల అంశాలకు తన జీవితాన్ని మలచుకుంటూ వెళ్ళడమే ప్రధాన కారణం. నిజానికి ఆయన ప్రపంచ మానవునిగా ఎదగడానికి ఇంగ్లీష్ విద్య ప్రధాన కారణంగా నిలబడింది. ఇంగ్లీష్ విద్యలో కూడా ఆయన గొప్ప పాండిత్యం సంపాదించారు. ఇంగ్లీష్ విద్యాభ్యాసం ఒక చారిత్రక మలుపుగా

చెప్పుకోవచ్చు. నిజానికి డా॥బి.ఆర్.అంబేద్కర్ 1891లో పుట్టారు. భారతీయులకు ఆంగ్ల విద్యాబోధన తీర్మానం 1813లో జరిగింది. అది అంబేద్కర్‌కు ఉపయోగపడింది. 1813కు ముందు భారతదేశంలో ఇంగ్లీష్ బోధన లేదు. అంటే ప్రభుత్వం ద్వారా లేదు. తీర్మాణంలో 1813లో విల్‌బర్స్‌పోర్స్ ముంబాయి ప్రాంతంలో ఇంగ్లీషు విద్యను ఈస్ట్ ఇండియా కంపెనీ అభివృద్ధి చేయడం కోసం లక్ష రూపాయాలు కేటాయింపజేశారు. ఆ తీర్మానం ఇంగ్లీషు విద్యకు పునాది వేసింది. ఈ సందర్భంగా ఎల్‌ఫెన్‌స్టన్ ఈ ఒప్పందాన్ని ముంబాయిలో, పూనాలో సమర్థవంతంగా ఆచరింపజేయడం వల్ల ఆంగ్ల విద్య 1823 కల్లా ముంబాయి, పూనాలో ప్రవేశపెట్టబడింది. అయితే ఇంతకు ముందు క్రిస్టియన్ మిషనరీ ఇంగ్లీషు భాషను తీసుకొచ్చారు. అయితే క్రైస్తవమత ప్రచారానికి మాత్రమే వారు ఎక్కువ వాడారు. వారు కొన్ని స్కూల్స్ పెట్టినా అందులో క్రైస్తవ ప్రచారమే ప్రధాన ధ్యేయంగా వుంది. ఈ విషయాన్ని వివరిస్తూ 'మహాత్మాగోవింద్ రెనడే ఏ బయోగ్రఫీ' అనే గ్రంథంలో టి.వి. పర్వటే ఇలా విశ్లేషించారు.

Elphinstone's policy on two important matters made him a popular ruler. He gave a push to an educational movement in which the teaching of Western learning and the ancient learning of India were accommodated.

He also initiated the policy of associating suitable indians with the civil administration, including chiefly the judicial administration. He was in favour of giving higher and responsible appointments in this line as it indicated trust in the people. Until 1813, the Directors of the East India Company had never thought of providing any kind of education for the people in its territory. But in that year when the question of renewing the charter of the Company was raised in Parliament, Wilberforce succeeded in imposing the condition that the Company must set apart one lakh of rupees to provide for education on Eastern and Western lines.

Elphinstone insisted on enforcing this condition in Bombay and Poona and thus what is known as English education was formally introduced in 1823. But even before that, the Christian Missionaries were already here and they had started schools, chiefly for teaching the Christian scripture. In 1815, what was known as the Bombay Education Society was started. The schools of this Society admitted the Anglo-Indian progeny of British soldiers, sailors and officers and so Indian residents of Bombay did not like to send their children to these schools. For their convenience, the Christian Missionaries started different and separate schools. Elphinstone tried to use these schools to begin with.

As Dadoba Pandurang has stated in his autobiography, Elphinstone established on August 21, 1822 the Bombay Native School Book and School Society with the co-operation of eminent Indians like Jagannath Shankarshet Murkute, Jamshetji Jeejebhoy, Framji Cawasji, Dhakji Dadaji, Mahomed Ibrahim Maqba and others. The secretaries of the Society were Captain George Jervis and Sadashiv Kashinath alias Bapu Chhatre. This Society published chiefly school texts in Marathi, Gujarati and Hindustani till 1835. In 1835, on March 7, English was declared as the medium of education and administration of the whole of India. This Society changed its name three times. In 1827 it called itself the Bombay Native Education Society, in 1837 the Elphinstone Native Education Society in Memory of Elphinstone and in 1840 the Board of Education. Elphinstone and his successors provided funds for the pursuit of its objectives in a generous measure.

(''ఎల్ఫిన్‌నన్ విధానం రెండు ముఖ్యమైన విషయాలతో వ్యవహరించడంతో ఆయన గొప్ప పాలకుడుగా ప్రసిద్ధి చెందాడు. పాశ్చాత్య అభ్యసనానికి, భారత్‌కు చెందిన ప్రాచీన అభ్యసనం జోడించాలనే విద్యా ఉద్యమాన్ని ఎల్ఫిన్‌సన్ తీసుకొచ్చాడు. అర్హులైన భారతీయులను సైతం న్యాయ వ్యవస్థతో సహా పౌర పరిపాలనలో నియుక్తం చేయాలనే విధానాన్ని ఆయన ప్రవేశపెట్టాడు. ఉన్నత స్థాయి, బాధ్యతా యుతమైన పదవుల్లోనూ ఇండియన్లను కూడా నియమించాలనే విధానం ద్వారా ప్రజల విశ్వాసాన్ని

చూరగొనవచ్చనే అభిప్రాయాన్ని ఆయన కలిగి ఉండేవారు. 1813 వరకు భారతీయులకు విద్యనందించాలనే భావన ఈస్ట్ ఇండియా కంపెనీ డైరెక్టర్ల బుర్రలోనే లేదు. ఆ ఏడాది బ్రిటీష్ పార్లమెంట్‌లో జరిగిన చర్చ సందర్భంగా ప్రాచ్య, పాశ్చాత్య తరహాల్లో భారతీయులకు విద్యను అందించడం కొరకు ఈస్ట్ ఇండియా కంపెనీ లక్ష రూపాయలను తప్పక ఖర్చు చేయాలని విల్బర్‌ఫోర్స్ పెట్టిన ప్రతిపాదన ఎట్టకేలకు నెగ్గింది. ఈ షరతును కచ్చితంగా అమలు చేయాలని ఎల్ఫిన్‌స్టోన్ పట్టుబట్టారు. దాంతో 1823లో బాంబే, పూణె ప్రాంతాల్లో ఇంగ్లీషు విద్య అధికారికంగా ప్రారంభమైంది. అయితే అంతకు ముందు నుంచే క్రైస్తవ మిషనరీలు ఇంగ్లీషు పాఠశాలలను ప్రారంభించాయి. అయితే వాటిలో ప్రధానంగా క్రైస్తవ సాహిత్యాన్ని నేర్పించేవారు.

బాంబే ఎడ్యుకేషన్ సొసైటీ

1815లో బాంబే ఎడ్యుకేషన్ సొసైటీ ప్రారంభమైంది. బ్రిటీష్ సైనికులు, నావికులు, అధికారులకు చెందిన ఆంగ్లో – ఇండియన్ సంతానానికి మాత్రమే సొసైటీ పాఠశాలల్లో ప్రవేశం ఉండేది. అందువల్ల బాంబేలోని భారతీయులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించేందుకు ఇష్టపడేవారు కాదు. అలాంటి వారి కోసం క్రైస్తవ మిషనరీలు భిన్నమైన, ప్రత్యేకమైన పాఠశాలలను ప్రారంభించాయి. ఎల్ఫిన్‌స్టోన్ తన విధానం అమలు కోసం ఈ పాఠశాలలను వినియోగించేందుకు ప్రయత్నించాడు.

జగన్నాథ్ శంకర్‌శేట్ మర్ఖటే, జమ్‌షెడ్‌జీ జీజీభాయ్, ఫ్రామ్‌జీ కవస్జీ, ధాక్జీ దాదాజీ, మహమ్మద్ ఇబ్రహీం మక్కా తదితర భారతీయ ప్రముఖుల సహాయ సహకారాలతో 1822 ఆగష్టు 21 తేదీన బాంబే స్కూల్ బుక్, స్కూల్ సొసైటీలను ఎల్ఫిన్‌స్టోన్ స్థాపించినట్లు దదోబా పాండురంగ తన

స్వీయ చరిత్రలో ప్రస్తావించారు. కెప్టెన్ జార్జ్ జెర్విస్, సదాశివ కాశీనాథ్ అలియాస్ బాపూ ఛాత్రేలు ఆ సొసైటీకి కార్యదర్శులుగా ఎంపికయ్యారు. 1835 వరకు ఈ సొసైటీ ప్రధానంగా మరాఠీ, గుజరాతీ, హిందుస్థానీ భాషలలో పాఠశాల వాచకాలను ప్రచురించే కార్యక్రమాన్నే నిర్వహించేది. 1835లో విద్యా మాధ్యమంగాను, పాలనా భాషగాను ఇంగ్లీషు భాషను భారత దేశవ్యాప్తంగా వినియోగించాలని ప్రభుత్వం ప్రకటించింది. సొసైటీ తన పేరును మూడుసార్లు మార్చుకుంది. 1827లో బాంబే నేటివ్ ఎడ్యుకేషన్ సొసైటీగాను, 1837లో ఎల్ఫిన్‌స్టోన్ నేటీవ్ ఎడ్యుకేషన్ సొసైటీ గాను, 1840లో బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌గాను ఆ సొసైటీ పేరు మారింది. ఈ సొసైటీ లక్ష్యాలను పరిపూర్తి చేసే ఉద్దేశంతో ఎల్ఫిన్‌స్టోన్ అతని తర్వాత పాలకులు ఉదారంగా నిధులు సమకూర్చేవారు.")

ఈ క్రమం నుండి డా॥ అంబేద్కర్ కేవలం విద్యావంతునిగా కాకుండా గొప్ప హేతువాదిగా ఆయన ఎదిగాడు. డా॥అంబేద్కర్ తనకు ఎదురొచ్చిన కులాన్ని, అస్పృశ్యతను, ఆర్థిక దోపిడీని వర్ణాధిపత్యాన్ని, సాంస్కృతిక జీవన ఆధిపత్యాన్ని, అహేతుక భావజాలాలను ప్రశ్నించడానికి ప్రత్యామ్నాయాన్ని రూపొందించడానికి తన జీవితాన్ని అర్పించారు. ఆ క్రమం ఈనాటి దళిత బహుజన, లౌకికవాద, ప్రజాస్వామ్యవాద భావజాల కర్తలందరికీ ఒక సమకాలిక దర్శనంగాను తమ సమరానికి, ఈనాటి మతాధిపత్య, కులాధిపత్య, వర్ణాధిపత్య, సాంస్కృతికాధిపత్య, భావజాలాలకు ఆయుధంగా ఉపకరిస్తుంది. ఆ క్రమాన్ని మనం పరిశీలించినప్పుడు. ఆయన ఒక యోధునిగా నిలబడతారు. ఆ క్రమాన్ని పరిశీలిద్దాము.

హేతువాదిగా అంబేద్కర్

బుద్ధుని తరువాత గుర్తింపదగిన వ్యక్తిత్వంగా డా॥ అంబేద్కర్ భారత ఉపఖండంలో రూపొందించబడడానికి సంబంధించిన ఉపపత్తుల గురించి మనం మదింపు చేయవలసి వుంది.

ఒక వ్యక్తి నాయకుడు కావాలంటే ప్రజల్లో, అనుయాయుల్లో వున్న నిరాసక్తతను నిర్మూలించి, ప్రతిభలను సమీకృతం చేసి ఒక ఉద్యమశక్తిగా మార్చవలసి వుంటుంది. ఈ నాయక లక్షణం అతని సామాజిక అనుసరణ నుండి, మానవతా దృక్పథం నుండి రూపొందుతుంది. డానియల్ 'గోల్‌మాన్' తన 'ఎమోషనల్ ఇంటలిజన్స్' గ్రంథంలో భావాలేశ స్వభావవ్యక్తీకరణలకు సంబంధించిన అంశాల్లో నాయకుడు ఎలా రూపొందుతాడో తెలుపుతూ "తాను పరుగెత్తుతూ తనకు వచ్చిన అడ్డంకిని ఎదుర్కోవడమేగాక, తన సహచరుడు గాయపడినపుడు అతనిని లేవనెత్తడంలో వున్న ఔదార్యం అతన్ని నాయకుడిగా తీర్చిదిద్దుతోంది" అన్నాడు.

కె.యన్.కదమ్ తన 'డాక్టర్ అంబేద్కర్ ద రేషనలిస్ట్ అండ్ హ్యూమనిస్టు' అనే వ్యాసంలో హేతువాదమనేది ఒక అరుదైన భావనగా భారతదేశంలో ఉన్నదని భారతదేశంలో ఉన్న విభిన్న మత సంస్థాధినేతలు హేతువాదం పట్ల సంశయాస్పదంగా వుండడం దీనికి ఒక కారణమైతే, మనిషి తనను గురించి తాను ఆలోచించుకోకుండా వుండటమనేది రెండవ కారణం అంటారు. హేతువాదమంటే ఏమిటి? అనే ప్రశ్న ఎదురవుతుంది. జె.బి. బరీ తన పుస్తకం 'ఏ హిస్టరీ ఆఫ్ ఫ్రీడమ్ ఆఫ్ థాట్' పుస్తకం లో ఇలా అన్నారు :

The uncompromising assertion by reason of her absolute rights throughout the whole domain of thought, is termed rationalism.

'ఎన్సైక్లోపీడియా బ్రిటానికా' వాల్యూమ్ నెం.15 కూడా 'రేషనలిజం' అనే పదాన్ని 'హేతువాదమనేది ఒక తాత్విక భావన, దానికి కార్యకారణ వివేచన ముఖ్యం, అది జ్ఞానాన్ని నిగ్గుతేలుస్తుంది'అని నిర్వచించింది. అంబేడ్కర్ తమ జీవన పయనమంతా ఇదే కార్యకారణ వివేచనతో సాగించారు. అందుకే ఎవరూ లేవనెత్తని అనేక ప్రశ్నలను తానే లేవనెత్తి వాటి మూలాలకోసం, వాటిని సత్య నిర్ధారణతో నిగ్గుతేల్చడం కోసం నిరంతర పరిశోధనకు పూనుకున్నారు. 'కులం ఎక్కడ నుండి జనించింది? అస్పృశ్యత మూలమేమిటి? వంటి సామాజిక చిక్కుముడులకు ఒక భాష్యకారుడిలా కాకుండా ఒక వివేచనపరుడిలా సమాధానాలు అన్వేషిస్తూ నిత్య పరిశోధన కావించారు. 'బ్రిటానికా' నిర్వచనాన్ని మనం పరిశీలించి అంబేద్కర్ వ్యక్తిత్వానికి అన్వయిస్తే ఆ వివరణ ఆయన వ్యక్తిత్వంలో భాగంగా నడిచింది అనేది అర్థమవుతుంది. ఇంకా ఆ 'విజ్ఞాన సర్వస్వం' ఇలా ఆ నిర్వచనాన్ని విస్తృతపరుస్తుంది.

The Encyclopaedia Britannica (Vol.15) too defines rationalism as the philosophical view that regards reason as the chief source and test of knowledge. It say also that 'reason', with its standards of consistency, must be the final court of appeal, not only in academic discussions, but even in the sphere of ethics. The Encyclopaedia further says: 'In ethics, Rationalism holds the position that reason rather than feeling, custom, or authority, is the ultimate court of appeal in judging good and bad, right and wrong.' Rationalism is thus a philosophical standpoint, a mental attitude; it is a rational way of life. It is in consonance with science and philosophy: but it differs radically from theology and traditional religion. The theologian relies essentially and primarily upon sacred authority and faith, even blind, unquestioning faith: his is a 'body of scruples which impede the free exercise of our faculties.'

ఏ ఉన్నత న్యాయస్థానమందైనా కార్యకారణ వివేచనే సత్యనిర్ధారణకు తిరుగులేని ప్రాతిపదికలు రూపొందిస్తుంది. ఇది విద్యాప్రమాణాల్లోనే గాక నైతిక ప్రమాణాల్లో కూడా అదే విధంగా ప్రాధాన్యత వహిస్తుంది. అంబేద్కర్ తన సిద్ధాంతాలను సత్య నిర్ధారిత పరిశోధనతో అభివ్యక్తం చేసారు. అనేక సందర్భాల్లో ఆ నిర్ధారించబడిన సత్యాన్ని మాత్రమే ఆయన బోధించారు. అప్పుడాయన తిరుగులేని ప్రమాణాలతో చేస్తున్న బోధకునిగా దర్శనమిస్తారు. ఈ క్రమంలో మనం చూసినపుడు 'బుద్ధ అండ్ ధమ్మ' హేతువాద సంస్కృతి ప్రపూర్ణంగా కనిపిస్తుంది. 'అంబేద్కర్ బుద్ధిజం అండ్ కాన్సెప్ట్ ఆఫ్ రెలిజియన్' అనే వ్యాసంలో తిమోతి ఫిట్జర్లాండ్ ఇలా విశ్లేషించాడు: "అంబేద్కర్ అవగాహన ప్రకారం బుద్ధుని ధర్మం స్థిరమైన నైతికభావం కలిగినట్టిది. ఆయన దృష్టిలో నీతి అంటే కరుణే. తనతోటి వాళ్ళ పట్ల శ్రద్ధ, ప్రాకృతిక సామాజిక భద్రత పట్ల బాధ్యత కలిగి వుండటం కూడా. సర్వమానవుల సంక్షేమం కోసం అంకితభావం వుండడంతోపాటు, నీతి అంటే ఆచారబద్ధమైన క్రతువులా కాకుండా పరస్పర సోదర, సోదరీభావం కలిగివుండటం. నీతికి ఒక వ్యక్తి హృదయంలో నుండి ఉత్పన్నమయ్యే దయ కరుణలే మూలం."

మానవతావాద దృక్పథం

అందుకే అంబేద్కర్ హేతువాద దృక్పథాన్ని మానవతావాదం వైపు మలచారు. మెదడుకి, హృదయానికి సమతుల్యతని సాధించారు. అందుకే ఆయన ఎంత మేధావో అంత కరుణశీలి అయ్యారు. అందుకే కె.యన్. కదం "మానవతావాదం, మరీ ముఖ్యంగా ఆధునిక మానవతావాదం, హేతువాదం అనే ఒకే నాణానికి మరోప్రక్క వుంటుంది. చరిత్ర పరిణామంలో హేతువాదం, మానవతావాదం చెట్టపట్టాలతో నడిచాయి" అని అన్నారు.

"Humanism, especially modern humanism, is the other side of the same coin. In this sense, therefore, rationalism and humanism are one Indeed, as history will bear witness, rationalism and humanism have both advanced together, as it were, hand in hand. Humanism is a 'view in which interest in human welfare is central."

మానవ సంక్షేమాన్ని కేంద్రంగా కలిగి వుండడమే మానవతావాదం. ఇది భూమి మీద మనిషి జీవితంతోను. సంఘంలో మనిషి సంక్షేమంతోను ముడిబడి వుంది. ఇది మంచి జీవితం, సామాజిక న్యాయం, సామాజిక విప్లవాలపట్ల తృష్ణ కలిగివుండటాన్ని ప్రేరేపిస్తుంది. మానవతావాద నైతిక సామాజిక పథకం ఏమిటంటే మనిషిపడే బాధల నుండి అతన్ని విముక్తి చేసి, జీవన భద్రతవేపుగా నడిపించడం.

మానవతావాద విశ్వజనీనత ఏమిటంటే భూమి మీద వుండే జీవరాసులన్నిటి పట్ల బాధ్యతగా వుంటూనే మానవుడు కేంద్రంగా ఆలోచించటం. మానవతావాదం మనిషి స్వశక్తి మీద ఆధారపడి అతని విముక్తి, వికాసానికి మూలభూతమవుతుంది. 'దేవుడు' మొదలగు ప్రకృతికి అతీతమైన శక్తులపట్ల విశ్వాసం లేకుండా తనకుతానుగా, తన బుద్ధి కుశలతతో మానవుడు వ్యవహరించడానికి మూలభూతమవుతుంది. అంబేద్కర్ మానవతావాదాన్ని ఆచరణతలో చూపించి, హేతువాదంతో హైందవ సమాజంపై తిరుగులేని యుద్ధంచేశారు. హిందూ సమాజ సాంప్రదాయ కంచుగోడల్ని బద్దలు చేశారు. అంబేద్కర్ భారత సమాజంపై హేతు దృక్పథంతో చేసిన విశ్లేషణ సమాజంలో అణగారిన కులాల ప్రజలకు ఒక ఆలోచన రేకెత్తించింది. ఆ క్రమంలో వచ్చిన కుదుపును గురించి చెబుతూ 'సోషియాలజి ఆఫ్ ఇండియా అండ్ హిందూయిజం' వ్యాసంలో ఢిల్లీ యూనివర్శిటీ సోషల్ వర్కు ప్రొఫెసర్ యస్. సెల్వమ్ ఇలా అన్నారు:

A steadily rising awareness among the members of lower castes, especially the Dalits and their aspiration for equality in every sphere of social life, has led to a continued questioning of the fundamental principles of the caste system and its practices. The idiom of caste is invoked today by the oppressed for the purpose of political and social mobilization to challenge the traditional oppressive institutions and oppressors. But inspite of these changes in the public domain, the idea of caste continues to be an important factor in Indian private and domestic life.

కుల వ్యవస్థకు సంబంధించిన అనుసరణని గూర్చి, దాని సిద్ధాంత మూలాల గురించి దళితులు, వెనకబడిన వర్గాలు ప్రశ్నించడమే గాకుండా, తమ అభివృద్ధి గురించి చైతన్యవంతం అయి, సమానత్వాన్ని పొందే దిశగా వారు కదులుతున్నారు. ఈ విధమైన చైతన్యాన్ని ఈ శతాబ్దంలో ఆవిష్కరించినవారు అంబేడ్కరే. అందుకు ఆయన మేధోసంపన్నతను కలిగివుండటమేగాక తార్కిక హేతువాద సంస్కృతిని కలిగివుండడం కూడా కారణం. అయితే హేతువాదానికి ఆయన జోడించిన మానవతావాదం భారతదేశంలో ఆయన్ని నూతన దార్శనికుడిగా రూపొందించింది. Runes, Dagobert సంపాదకత్వంలో వచ్చిన 'డిక్షనరీ ఆఫ్ పిలాసఫీ'లో A.Solomon ఈ విధంగా మానవతావాదాన్ని నిర్వచించారు: 'మొత్తం మానవ జ్ఞానము, మానవ నైతిక విలువలకు మానవుని అనుభవమే ఆధారమని మానవతావాదం ప్రతిపాదిస్తుంది.

ఈ నిర్వచనాన్ని విశ్లేషిస్తూ కె.యన్. కదం ఇలా అన్నారు: "సహనం కలిగిన వాడు, విశాల హృదయుడు హేతువాది అయివుండి తన భావాలను, నమ్మకాలను ఎప్పుడైనా ప్రశ్నించబడడానికి, విమర్శించబడడానికి సిద్ధంగా వుండేవాడే మానవతా వాది." హేతువాదాన్ని, మానవతావాదాన్ని భారతీయ తత్వవేత్తలు విడివిడిగా చూశారు. చెప్పారు. ఈ రెండు సిద్ధాంతాలను

సమన్వయం చేయడంలో అంబేద్కర్ ఒక తాత్విక సమన్వయానికి పాదులేశారు. ఈ రెండు శిబిరాలు వేరువేరుగా నడవటం వల్ల చరిత్ర చాలా విలువలను కోల్పోడమేకాక, సంప్రదాయక హిందూవాదులను సమర్ధవంతముగా ఎదుర్కోలేకపోయాయి. హేతువాదులు తాము తర్కిస్తున్న, విమర్శిస్తున్న, ప్రశ్నిస్తున్న సమాజాల ద్వితీయ పార్శ్వమైన మానవతా దృక్పథాన్ని అంబేద్కర్ గుర్తించినంతగా మరే భారతీయ తాత్వికులు గుర్తించలేదు. ఇక్కడ బుద్ధుని తాత్విక కోణాన్ని కూడా అంబేద్కర్ మెరుగుపరచడానికి ప్రయత్నించి తన మానవతావాద దృక్పథాన్ని జోడించి సమన్వయించారు. కె.యన్. కదం 'హేతువాద మానవతావాద దృక్పథాలు మాత్రమే సామూహిక రుగ్మతల నిర్మూలనకు మూలం అవుతాయి' అని చెబుతూ ఇలా అన్నారు:

It will therefore, be seem that rationalism and humanism and, I believe, they alone - are capable of cutting across all barriers of caste, creed, sex, language, colour, aggressive patriotism, and all those things that unfortunately put human beings into narrow dehumanising compartments.

ఈ దృక్పథంతో మనం అంబేద్కర్, ఆయన రచనల్ని పరిశీలించినపుడు ఆయన కార్యకారణ వివేచనను విజ్ఞానానికి ఆధారముగా తీసుకున్నారని మనకు స్పష్టమౌతుంది. అందుకే ఆయన తన ప్రసిద్ధ పరిశోధన గ్రంథం 'కుల నిర్మూలన' కవరు పేజీ మీద 'హేతువాదాన్ని అనుసరించనివాడు మూర్ఖుడు' అనే కొటేషన్ ముద్రించారు. అయితే ప్రతివ్యక్తికి అతని మానసిక తాత్విక ధోరణిలో ఎక్కడో మలుపు వుంటుంది. అంబేద్కర్ హేతువాద, మానవతావాద దృక్పథానికి ఆయన తన ఉపాధ్యాయుడైన దాదా కేలూస్కర్ ఇచ్చిన 'బుద్ధుని జీవిత చరిత్ర' పుస్తక పఠనం మూలమైందని కె.యన్.

కదం అంటారు. అయితే అంబేద్కర్ చిన్నతనం నుండి తనపై జరుగుతున్న కుల వివక్షతపై హేతువాద మానవతావాద దృక్పథంతో ఆలోచిస్తూనే, ప్రశ్నిస్తూనే వచ్చారు. అయితే ఆయన తండ్రి హిందూ సంస్కరణవాది. ఆయన కబీర్ మానవతా గానప్రియుడు కావున తండ్రి మానవతా స్పృహ అంబేద్కర్‌ని వెంటాడుతూనే వచ్చింది. బుద్ధుని చరిత్ర చదివిన తరువాత అంబేడ్కర్ ఆయన తండ్రికి జరిగిన సంభాషణను 'బుద్ధ అండ్ ధమ్మ' ముందుమాటలో యిలా పేర్కొన్నారు.

"Krishnaji Arjun alias Dada Keluskar - a personal friend of Subedar Ramji, Dr. Ambedkar's father - presented to young Bhimrao a copy of the life of the Buddha written by Dada Keluskar himself. Says Dr. Ambedkar subsequently, in the preface to Buddha and his Damma' written by him on the 15th March 1956 read the book (Keluskar's) with great interest and was moved by It set him thinking. 'After this', he continues to say 'I was determined to ask my father this question (namely why my father did not introduce to us the Buddhist literature?). I asked my father why he insisted us upon reading the Mahabharatha and the Ramayana which recounted the greatness of the Brahmins and the Kshatriyas and degradation of the Sudras and the Untouchables."

అంబేడ్కర్ ప్రశ్న

అంబేద్కర్‌కి, తండ్రికి జరిగిన సంభాషణ అంబేద్కర్ హేతువాద మానవతావాద వ్యక్తిత్వ రూపకల్పనకు జరిగిన చర్చగా మనకు అర్థమవుతుంది. అంబేద్కర్ తన తండ్రి తన బౌద్ధ సాహిత్యాన్ని ఎందుకు పరిచయం చేయలేదని తన్ను తాను ప్రశ్నించుకొని తన తండ్రిని ఇలా ప్రశ్నించారు. "మీరు మమ్మల్ని కేవలం మహాభారతం, రామాయణాలే ఎందుకు చదువమని వత్తిడి తెచ్చారు? ఏ రామాయణ, మహాభారతాలైతే బ్రాహ్మణ, క్షత్రియుల ఆధిపత్యాన్ని ప్రశంసిస్తూ శూద్రుల, అంటరానివారి

అణచివేతను సమర్థించాయో ఆ గ్రంథాలనే ఎందుకు చదవమని మీరు వత్తిడి చేశారో చెప్పండి?" అయితే తండ్రి సుబేదార్ రాంజీ అంబేద్కర్ ప్రశ్నని ఇష్టపడలేదు. ఆయన 'ఈ విధమైన అసంబద్ధమైన ప్రశ్నలు వేయవద్దు' అని కొడుకుని వారించారు. "నీకు పండ్రెండు సంవత్సరములు మాత్రమే. ఈ వయస్సులో నీకు ఏమైతే చెప్పబడతాయో వాటిని చేయడమే నీ పని" ఈ నివారణ అంబేద్కర్ హేతు దృక్పథాన్ని ఆపలేకపోయింది. అంబేద్కర్ కాస్త ఊపిరి పీల్చుకుని కొన్ని సంవత్సరాల అధ్యయనం తరువాత మరలా తన తండ్రిని అదే ప్రశ్న వేశారు. సుబేదార్ రాంజీ తన కుమారుని ఆసక్తికరమైన ప్రశ్నకు తృప్తికరమైన జవాబు చెప్పే ప్రయత్నం చేశారు. కాని అంబేద్కర్ అందులో హేతువాదం కనపడలేదు. అందుకే ఆయన తృప్తి పడలేదు. అంబేద్కర్ తన తండ్రితో "నేను మహాభారతంలోని ఏ పాత్రని కూడా ఇష్టపడలేదు' అని చెప్పారు. 'నేను భీష్ముణ్ణి ఇష్టపడను, ద్రోణుణ్ణి, కృష్ణుణ్ణి కూడా నేను ఒప్పుకోను. భీష్ముడు, ద్రోణుడు వేషధారులు. వారు చెప్పింది ఒకటి, చేసింది ఒకటి. కృష్ణుడు అవినీతి పట్ల అచంచలమైన విశ్వాసం కలవాడు. కృష్ణుని జీవితం మొత్తం అవినీతిపరంపరలే. రాముడంటే కూడా నాకు అదేవిధమైన అయిష్టత వుంది. శూర్పణఖ ఉదంతంలో రాముని వ్యక్తిత్వాన్ని పరీక్షిస్తే, వాలి, సుగ్రీవుని ఉదంతంలో రాముడి మోసాన్ని, సీతపట్ల అతని జంతు ప్రవృత్తిని పరిశీలిస్తే అతని స్వభావం మనకర్థమవుతుంది' అని అన్నారు. అందుకు రాంజీ అవాక్కయ్యారు. ఆ నిశ్శబ్దం నుండి అంబేద్కర్ తన నూతన దిశను మరింత బలపరచుకొన్నారు. అంబేద్కర్ వ్యక్తిత్వంలోని ఈ నిశితత్వం హేతువాదంతో చాలా దూరం ప్రయాణం చేసింది. అది తన తండ్రి ఆగిన దగ్గర ఆగకుండా మూఢనమ్మకాన్ని బద్దలు చేస్తూ సత్యశోధన వేపు ప్రయాణంచేస్తూ వెళ్ళింది.

అంబేద్కర్ తన దృక్పథానికి తగ్గట్టుగా తన వ్యక్తిత్వాన్ని రూపొందించుకుంటూ వెళ్ళారు.

సమన్వయం

Antoine de Saint-Exupery విశ్లేషించినట్లు "It is with the heart that one sees rightly; what is essential is invisible to the eye." అంబేద్కర్ ఎంత హేతువాదో, అంత కరుణవాది. విషయాన్ని ఎంతో కరుణార్ద్రతతో పరిశీలించారు కావుననే రామాయణంలో సీత పట్ల, భారతంలో కర్ణుడి పట్ల ఆయన తన సానుభూతిని ప్రకటించారు. భారతావనిలో దైవాలుగా వున్న కృష్ణుణ్ణి, రాముడిని తన నిశిత పరిశీలనలో తర్కించి వారి వైరుధ్యాలను బయటపెట్టి, నూతన పరిశీలకులకు సత్యాన్ని చూడగలిగే దృక్పథాన్ని ఇచ్చారు. అంబేద్కర్ తన వ్యక్తిత్వం రూపకల్పనలో తనకు తాను అనేక త్యాగాలు చేస్తూ పోయారు. అసలు ఒక వ్యక్తిత్వం రూపొందడానికి సంబంధించి రెండు తాత్విక అంశాల సమ్మేళన చేయడంలోనే నూతన వ్యక్తిత్వం రూపొందుతుంది. ఇతరులను అర్థం చేసుకోగల సామర్థ్యాన్నే పరస్పర సంబంధమైన మేధస్సు అంటారు. మనుష్యులను ప్రేరేపించేదేమిటి? వారెలా పనిచేస్తారు? వారితో కలిసి పనిచేయడం ఎలా? అనేవి పరస్పర సంబంధమైన అంశాలపై అవగాహన మేధావికి సుపరిచితాలు.

ఒక అంశాన్ని ఒకే కోణం నుండి కాకుండా బహుముఖంగా అంబేద్కర్ పరిశీలిస్తూ పోయారు. ఆనాటి రాముడి నుండి నేటి గాంధీ వరకు ఆయన వ్యక్తిత్వాలను అంచనా వేయడంలో ఎంత హేతుదృక్పథం వుందో, అంత మానవతావాద దృష్టి వుంది. ఆయన తన దృక్పథం నుండి వ్యక్తులను, సిద్ధాంతాలను, ధర్మాలను వేటినైనా హేతువుకు నిలబడనపుడు

నిరాకరించడానికి వెనుకాడలేదు. అంబేద్కర్ గాంధీకి సమాధానం చెప్పవలసి వచ్చినపుడు బలంగా తన వాదాన్ని ఆధారాలతో చెప్పారు. ఏ వాద ప్రతివాదంలోను ఆయన వెనకాడలేదు. గాంధీని వ్యక్తిత్వపరంగా అంచనా వేయడంలో ఉన్న దూరదృష్టిని చూస్తే అంబేద్కర్ 'మనస్తత్వ శాస్త్రవేత్త'గా మనకు కనిపిస్తారు. అలాగే బుద్ధుని వ్యక్తిత్వాన్ని, హేతువాద దృక్పథాన్ని అంచనా వేయడంలో అంబేద్కర్ దార్శనికునిగా కనిపిస్తారు.

వేదాల ప్రమాణాన్ని నిరాకరించిన బుద్ధుని వ్యక్తిత్వాన్నే అంబేద్కర్ తరువాత అనుసరించారు. బుద్ధునికి బ్రాహ్మణవాదులు ఎలా శత్రువులయ్యారో అలాగే అంబేద్కర్, బ్రాహ్మణవాదులు శత్రువులయ్యారు. అందుకే బుద్ధుడు ఆయన ధర్మాన్ని గూర్చి విశ్లేషిస్తూ బుద్ధుని ఆదర్శ వ్యక్తిత్వంలోని హేతువాద దృక్పథాన్ని ఇలా దృశ్యీకరించారు :

"The Buddha was strongly opposed to the first tenet of Brahminism. He repudicated their thesis that the Vedas are infallible and their authority could never be questioned.

"In his opinion, nothing was infallible and nothing could be final. Everything must be open to re-examination and reconsideration whenever grounds for re-examination and re-consideration arise.

"Man must know the truth and the real truth. To him freedom of thought was the most essential thing. And he was sure that freedom of thought was the only way to the discovery of truth."

బుద్ధుడు ఏఏ ప్రశ్నలు లేవనెత్తాడో, ఏ సామాజిక పునర్నిర్మాణానికి పూనుకున్నాడో అంబేద్కర్ ఆ దిశలో చాలా దూరం ప్రయాణం చేశారు. ఆ దిశ వేపు ఎక్కువమందిని నడిపించగలిగారు. బుద్ధవాదం ఈ విధమైన హేతువాదాన్ని భారతదేశంలో పరివ్యాప్తం చేసింది. 'ద స్పిరిట్యువల్ బుద్ధిజమ్'లో ఇలా పేర్కొన్నారు

"It was Buddha who, for the first time, opposed the social system, dogmatism and priesthood of Vedic cult. The Buddha created a new social older based on the equality of men, their fraternity and universal brotherhood. It was He who first denounced the worthlessness of sacrifice of animals to gods, and taught man the value of social service. It was He who emancipated man from the thraldom of vedic religion. It was He, again, who released man from the iron heel of confederacy of priests. And it was He who first told man to exercise his reason and be not like the dumb driven cattle meekly following the dogma of religion."

బుద్ధుని ఉద్యమం, జీవితం అంబేద్కర్‌కి పాఠశాల, అంబేద్కర్ హేతువాద వ్యక్తిత్వం ఈ తరగతి నుండే రూపొందింది. అసలు బుద్ధవాదమే హేతువాదం. డి.ఆర్. జాతవ 'ది బుద్ధ అండ్ కార్ల్ మార్క్స్' బుద్ధవాదం అంటే హేతువాదమే అని అన్నారు. ఆనాడు ఆది భౌతికవాదాన్ని బుద్ధుడు నిరశించారు. ఆధి భౌతికవాదాన్ని నిరసించి బుద్ధుడు మూడు ద్వారాలు తెరచారు. మొదటిది హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథానికి మానవుణ్ణి నడిపించారు. రెండవది సత్యాన్వేషణ వైపు మానవ ప్రయాణాన్ని మరలించారు. మూడవది ఒక విషయంలోకి చొచ్చుకొని ఆలోచనద్వారా తర్కించే పద్ధతిని నేర్పి మూఢనమ్మకాలను నిర్మూలించుకోగలిగిన జ్ఞానాన్ని ఇచ్చారు. సత్యాన్ని ఒక్కదాన్నే నమ్మే బుద్ధుడు తప్పకుండా హేతువాది. ఆయన చేసిన మొత్తం ఆలోచన కార్యకారణం మీద ఆధారపడి వుంది.

అంబేద్కర్ వేద ప్రమాణాన్ని నిరాకరించారు. ఆయన వేదాలు అపౌర్షియం కాదు. వేదాలు మానవులు వ్రాసినవే అని ప్రమాణ బద్ధంగా నిరూపించారు.

వేద బ్రాహ్మణులు, వేదాలను ప్రశ్నించడానికి వీలుకానివిగా చేసి కూడా తృప్తి చెందలేదు. ఇంకొంచెం ముందుకు సాగి, వేదాలు అపౌరుషేయాలు

అని నొక్కి వక్కాణించారు. ఇక్కడ వారి ఉద్దేశం ఏమిటంటే వేదాలు మానవ కల్పితాలు కాదు అని. ఈ సిద్ధాంతం ప్రశ్నించడానికి వీలులేదనే సిద్ధాంతానికి దారి తీస్తుందనడంలో అనుమానం లేదు. ఎలాగంటే అవి మానవ కల్పితాలు కావు అనడం వల్ల సామాన్యంగా మానవుల వల్ల కలిగే తప్పిదాలు, పొరపాట్లు, దౌర్బల్యాలూ అందులో ఉండడానికి వీల్లేదని అందుచేతనే అవి ప్రశ్నాతీతాలు అయ్యాయి. ఏది ఏమైనప్పటికీ ఇది స్వతంత్రమైన సిద్ధాంతం కనుక దీనిని ప్రత్యేకంగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

నిజంగా వేదాలను మానవులెవరూ రచించలేదా? అవి నిజంగానే అపౌరుషేయాలా? ఈ విషయంపై అత్యుత్తమ సాక్ష్యాధారం, ప్రాచీన సంస్కృత సాహిత్యంలో భాగంగా ప్రత్యేకంగా ఉండే అనుక్రమణికల సాక్ష్యమే. అనుక్రమణికలు అంటే మరేమీ కాదు. ప్రాచీన వేద సాహిత్యంలోని వివిధ భాగాలకు ఒక క్రమపద్ధతిలో రాసిన విషయ సూచికలే. ప్రతి వేదానికీ ఒక అనుక్రమణిక ఉంటుంది. ఒక్కొక్కప్పుడు అంతకంటే ఎక్కువ అనుక్రమణికలు ఉంటాయి. ఋగ్వేదానికి ఏడు అనుక్రమణికలు వ్యాప్తిలో ఉన్నట్లు తెలుస్తున్నది. అందులో ఐదు శౌనకుడూ, ఒకటి కాత్యాయనుడూ, ఒకటి ఒక అజ్ఞాత రచయితా రాశారు. యజుర్వేదానికి ఆత్రేయ, చారయణీయ, మధ్యందిన మూడు శాఖలకూ ఒక్కొక్కటి చొప్పున మూడు అనుక్రమణికలున్నాయి. సామవేదానికి రెండు అనుక్రమణికలున్నాయి. అందులో ఒకటి అర్షేయ బ్రాహ్మణం, రెండోది పరిశిష్ట అనే పేరు గలది. ఇక అథర్వణ వేదానికి ఒక అనుక్రమణిక ఉన్నట్టు తెలుస్తున్నది. అది "బృహత్ సర్వానుక్రమణిక"గా ప్రసిద్ధం.

ప్రొ॥ మాక్స్ ముల్లర్ చెప్పిన దాని ప్రకారం అత్యంత సంపూర్ణమైన అనుక్రమణిక ఏదంటే, ఋగ్వేదానికి కాత్యాయనుడు వ్రాసిన పద్వానుక్రమణిక. దీని ప్రాముఖ్యం అది ఇస్తున్న ఐదు అంశాలను బట్టి తెలుస్తున్నది – (1) మంత్రాల (సూక్తాల) మొదటి పంక్తులు, (2) పాద సంఖ్య (3) దానిని రచించిన ఋషి పేరు, వంశం (4) అధిదేవతల పేర్లు (5) ప్రతి సూక్తానికి వాడిన ఛందస్సు – ఇవన్నీ ఈ అనుక్రమణిక తెలుపుతుంది. సర్వానుక్రమణికను బట్టి చూస్తే ఋగ్వేద మంత్రకర్తలు ఋషులు అనే విషయం విశదమవుతుంది. అందుచేత, ఈ అనుక్రమణిక సాక్ష్యాన్ని బట్టి ఋగ్వేదం మానవులు రచించినదే అని భావించక తప్పదు. ఇతర వేదాల విషయంలో కూడా ఇదే విధంగా నిర్ణయించవచ్చు.

తాము ఆ సూక్తాలను రాశామని ఋషులు వివరిస్తున్న వచనాలు ఋగ్వేదంలో చాలా ఉండటాన్ని బట్టి అనుక్రమణికలు వాస్తవమైనవని నిరూపితమవుతున్నది. అటువంటి వచనాలు కొన్ని ఈ దిగువ చూపడమైంది

"కణ్వులు నిన్ను ప్రార్థిస్తున్నారు. వారి ప్రార్థనలను శ్రద్ధగా ఆలకించు. అశ్వారూఢుడై న ఓ ఇంద్రా! నీ కోసం గౌతములు ఫలప్రదమైన మంత్రాలను చేయనీ."

"ఐశ్వర్యవంతులైన ఓ అశ్వినులారా! ఈ మంత్రాన్ని మానవులు మీకోసం ఫలప్రదంగా తయారుచేశారు."

"ఓ అశ్వినులారా! ప్రవర్థకమైన ఈ ప్రార్థనా మంత్రాన్ని గృత్సమదులు మీకోసం రాశారు."

"ఓ ఇంద్రా! స్వర్గాన్ని ఆశించి కుశికరుషి నిన్ను ప్రస్తుతిస్తూ ఈ మంత్రాన్ని రచించాడు."

"ఓ ఇంద్రా! సనాతనుడవూ. అశ్వాలు పూన్చేవాడవూ అయిన నీకోసం గౌతముని సంతతి అయిన నోధుడు ఈ క్రొత్త మంత్రాన్ని కూర్చాడు."

"ఓ పరాక్రమవంతుడా! ఉపకారాన్ని ఆశించి మనుషులు పనులు చేసే విధంగా నీ కొరకు గృత్సమదులు ఒక మంత్రాన్ని రూపొందించారు."

"ఋషులు ఇంద్రుని కోసం ఫలవంతమైన ఒక స్తోత్రాన్ని ఉత్పాదించారు."

"ఓ అగ్నిదేవా! నీకోసం ఈ మంత్రాలు రచింపబడ్డాయి. గోవులు, అశ్వాల సమృద్ధిలో నీ ఔదార్యాన్ని ప్రదర్శించు."

'పవిత్ర పత్య సంభూతమైన, మహితమైన, ఈ సప్తశీర్ష మంత్రాన్ని మా తండ్రి ఆవిష్కరించాడు. సర్వజన మిత్రుడైన ఆయాన్యుడు ఇంద్రుని కీర్తిస్తూ నాలుగవ స్తోత్రాన్ని రూపొందించాడు.".

తహుగణులమైన మేము మకరంద వచస్సులతో అగ్నిని స్తుతిస్తున్నాము. నిరంతర కీర్తనంతో మేము ఆయనను శ్లాఘిస్తున్నాం."

"ఆ విధంగా ఆదిత్యులారా! జ్ఞాన సంపన్నుడైన 'ప్లాతి' కుమారుడు మిమ్ములను శోభస్కరులను చేశాడు. సనాతనుడైన 'గయ' (గయుడు) స్వర్లోక వాసులను శ్లాఘిస్తున్నాడు."

"ఎవరివైతే ఋషి అనీ, పురోహితుడనీ, పవిత్ర యాగకర్త అనీ, స్తోత్రకారుడనీ, మంత్రోచ్చారకుడనీ అంటారో, ఎవరికీ తేజోమూర్తి అయిన అగ్ని యొక్క మూడు రూపాలు తెలుస్తాయో, అతడు విశేష ఖ్యాతితో వరప్రదాయకుడుగా ప్రసిద్ధుడవుతాడు."

అనుక్రమణికలలో లభించే సాక్ష్యాధారమే కాకుండా, వేదాలు అపౌరుషేయాలనే సిద్ధాంతాన్ని అంగీకరించని ఆధారం మరొకటి ఉంది.

ఋషులు సైతం వేదాలు మానవ కల్పితాలనీ, చారిత్రక గ్రంథాలనీ భావించారు. ఋగ్వేద మంత్రాలు ప్రాచీన ఆధునిక ఋషులలో భేదాన్ని గుర్తిస్తున్నాయి. అందులో ఇవి కొన్ని

"ప్రాచీన ఋషులు, ఆధునిక ఋషులు కూడా స్తుతించదగిన 'అగ్ని', ఇక్కడకు దేవతలను తీసుకొని వస్తాడు."

"నీ సహాయం కోసం నిన్ను ఆవాహనం చేసిన ప్రాచీన ఋషులు".

"ఆధునిక ఋషినైన నా ఈ ఆధునిక మంత్రాన్ని విను."

"దప్పికగొన్న వారికి మంచినీరు వలె నిన్ను స్తుతించిన పూర్వ ఋషులకు ఆనందప్రదాతవైన ఓ ఇంద్రుడా! ఈ మంత్రంతో నిన్ను పదే పదే ఆవాహన చేస్తాను."

"ఉజ్వల జ్ఞానంగల ప్రాచీన ఋషులు పియతముడైన బృహస్పతిని తమ ముందుంచుకొన్నారు."

"ఓ మాధవా! నీ పరాక్రమాన్ని ప్రాచీనులుగాని ఆ తర్వాత మానవులుగాని, ఆధునిక మానవులలో ఎవరుగాని తెలుసుకోలేక పోయారు." ఇంద్రుని పూర్వపు ఆరాధకుల వలెనే మేము కూడా దోష రహితులమూ, అనింద్యులమూ నిరపాయులమూ అగుదుముగాక"!

"శక్తివంతుడవైన ఓ దైవమా! పాత తరాల మానవులూ, మధ్య కాలానికీ, ఆ తర్వాత కాలాలకూ చెందిన మానవులూ నీకు మిత్రులు; అందుచేత ఓ సంస్తవనీయా! ఇక అత్యంత ఆధునికులను గురించి ఆలోచించు."

"మన తాతతండ్రులూ, నవాగ్వా ఋషులలోని ఏడుగురూ మంత్రాలతో ఆహారార్థం అతనిని (ఇంద్రుణ్ణి) ఆశ్రయించారు."

"మా క్రొంగొత్త మంత్రంతో మహిమాన్వితుడవై మాకు వంశాభివృద్ధితో ఐశ్వర్యమూ, ఆహారమూ ప్రసాదించుదువుగాక."

ఋగ్వేదాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే, పాత మంత్రాలకు, కొత్త మంత్రాలకు వ్యత్యాసం ఉన్న విషయం తెలుస్తుంది. అందులో కొన్నిటిని దిగువ పొందుపరచడమైంది.

"మా క్రొంగొత్త మంత్రంతో మహిమాన్వితుడవై మాకు వంశాభివృద్ధితో ఐశ్వర్యమూ, ఆహారమూ ప్రసాదించుదువుగాక."

"ఓ అగ్నీ, దేవతలకు ఈ మా క్రొంగొత్త మంత్ర నివేదనను ప్రకట పరచావా?"

"వీర్యవంతుడవూ, పురాంతకుడవూ అయిన నీవు మా కొత్త మంత్రాలతో శక్తివంతమైన దీవెనలతో మాకు ఆలంబనగా అగుదువుగాక."

"శక్తి పుత్రుడైన అగ్నికి ఆలోచనా సముద్భూతమైన వాక్కుతో ఒక కొత్త శక్తివంతమైన మంత్రాన్ని సమర్పిస్తున్నాను."

"మనోజనితమై ఉద్భవిస్తున్న ఒక కొత్త ఉద్గారాన్ని శక్తియుతుడైన రక్షకునికి సమర్పిస్తున్నాను.

"వీరుడవూ, మేఘ నిస్వనుడవూ అయిన నిన్ను ఈ కొత్త స్తోత్రం మాకు తోడ్పడేటట్లు ప్రేరేపించుగాక!"

"ప్రాచీనుల వలెనే నేను కూడా సనాతనుడవైన నిన్ను కొత్త మంత్రంతో ఉత్తేజపరచాలని కోరుకుంటున్నాను."

"కొత్త మంత్రాలు నిన్ను శ్లాఘించటానికే రూపొందించబడ్డాయి. ఈ ప్రార్థనలు నిన్ను తృప్తిపరచుగాక!"

"ఓ శోభారి! యవ్వన శోభతో, పరాక్రమంతో, తేజస్సుతో అలరారే ఒక కొత్త మంత్రంతో కీర్తించు."

"మేఘు గర్జనుడవూ వృత్రాసుర సంహారివీ అనేకమంది ప్రార్థనలు అందుకుంటున్నవాడవూ అయిన ఇంద్రా! నీ భక్త జనులలోని వారమైన మేము, అపూర్వమైన మంత్రాలను నీకు సమర్పించుకుంటున్నాము."

"ఈ సనాతన దేవతకు నా ఈ క్రొత్త ప్రార్థనను, అతడు ఇష్టపడే రీతిలో వినిపిస్తాను. అతడు మా ప్రార్థన ఆలకించుగాక!"

"అశ్వాలను, పశుగణాన్ని, ఐశ్వర్యాన్ని కోరుతూ (మమ్మల్ని సమీపించవలసిందిగా) నిన్ను ఆమంత్రిస్తున్నాము."

వేదాలు మానవకృతాలు అని రుజువు చేయడానికి ఆధారాలు ఇంత పుష్కలంగా ఉన్నప్పటికీ, వేదాలు మానవ నిర్మితాలు కావనే విపరీతమైన అభిప్రాయాన్ని బ్రాహ్మణులు అంత వృధా శ్రమతో ఎందుకు ప్రచారం చేస్తున్నారో కనుక్కోవడం ఒక చిక్కు ప్రశ్న. బ్రాహ్మణులు ఎందుకు అటువంటి అభిప్రాయాన్ని ప్రచారం చేయవలసి వచ్చింది?

ఇంతేకాకుండా, వేదాల ఆధికారికతను ఆమోదించడానికి సంసిద్ధులైన ప్రముఖ తత్వవేత్తలు సైతం వేదాలు సనాతనమైనవనిగానీ, అపౌరుషేయాలనిగానీ అంగీకరించటానికి సిద్ధంగా లేరు.

తత్వశాస్త్రంలో న్యాయపద్ధతికి (అని చెప్పబడేదానికి) వ్యవస్థాపకుడైన గౌతముడు ఏమన్నాడంటే – సూత్రాలు, ఆయుర్వేదమూ సమర్థులైన వ్యక్తుల నుండి ముందుకు సాగినట్టుగానే వేదాల ప్రామాణికత కూడా కొనసాగింది. వేదాలు సృష్టించిన వారికి సమర్థాధికారం ఉండటంవల్లా, అది సత్య ప్రబోధకం అయి ఉండడం వల్లా అందులోని పదశక్తి ఆ లక్షణమూ,

స్వభావమూ కలిగి ఉంది అన్న వివేచనతో వేదాల ప్రమాణాన్ని ఊహించాలి."

'సూత్రాల కర్తృత్వమూ, ఆయుర్వేద కర్తృత్వమూ ఆధారాలుగా ఆయన ఈ విషయం విపులీకరిస్తున్నాడు. "సూత్రాలు అంటే విషం వంటి వాటిని నిష్ప్రభావం చేసే శక్తిగల వాక్యాలు అని అర్థం. ఆయుర్వేద భాగం వేదాలలోని భాగమే. ఈ రెండింటి కర్తృత్వ ప్రమాణాన్నీ సాధారణమైనదిగా ఒప్పుకున్నప్పుడు వేద లక్షణాలు కలిగి ఉండే అన్ని రచనల అధికారికతనూ అదే ఉదాహరణను బట్టి ఊహించవచ్చును. అధికారికత కనపరచేదీ. గుర్తింపు పొందినదీ ఏదైనా వేదమే అవుతుందని సూత్రీకరణను కొందరు వివరించారు. ఆ విధమైన వేద స్వభావం కలిగిన దేనినైనా ప్రమాణంగా చెప్పుకోవచ్చును."

వేదాలు ప్రమాణాలు అని వైశేషిక పద్ధతి ఆమోదిస్తున్నది. అయితే, దాని నిర్ణయానికి ఆధారాలు ఇలా ఉన్నాయి.

1. వేదాలు బుద్ధి సూక్ష్మత గల మేధ నుండి ఉద్భవించాయి.

2. అవి దేవుని నోట వెలువడినవి. అందుచేతనే అవి ప్రమాణాలు.

కపిలుని సాంఖ్యదర్శనం వేదాలకు శాశ్వతత్వాన్ని ఆపాదించడానికి వీలులేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఎందుచేతనంటే వేదాలలోని అనేక మూలమంత్రాలు అవి రచింపబడినవన్న విషయాన్ని ప్రకటిస్తున్నాయి. ఎవరో ఒక దివ్య పురుషుడు తన సంకల్ప శక్తితో వేదాలు సృష్టించాడనే విషయాన్ని ఇది నిర్ద్వంద్వంగా నిరాకరిస్తున్నది. సాంఖ్య దర్శనం ప్రకారం వేదాలు సూర్యుని వలె స్వయం ప్రకాశకాలె స్వయం సంపూర్ణతత్వాన్ని ఎరుక పరచటమే కాకుండా భూత భవిష్యత్తులూ ఉచ్చనీచాలు, దూర సమీపాలూ వంటి అన్ని ఇతరమైన విషయాలనూ స్పష్టం చేయడంలో

కూడా తమ అంతర్గత శక్తిని ప్రదర్శిస్తున్నాయి. వేదాంతంగా ప్రసిద్ధమైన తత్వపద్ధతి కూడా రెండు భిన్నాభిప్రాయాలను బలపరుస్తున్నట్లుగా ఉంది. ఇది వేదాల మూలాన్ని లేదా కారణాన్ని బ్రహ్మకు ఆపాదిస్తున్నది. ఇక్కడ 'బ్రహ్మ' అనే పదాన్ని – పరమాత్మను సూచించే (నపుంసక లింగంగా) అర్థంలో వాడారు. అంతేకాని, సృష్టికర్తగా (పుంలింగంలో) వాడలేదు. అంతే కాకుండా, వేదాల శాశ్వతత్వాన్ని గురించి స్వయం ఆధారిత కర్తృత్వాన్ని గురించి కూడా ఇది చెబుతున్నది.

వేదాలు మానవ నిర్మితాలు కావనే వాదంతో మాత్రమే బ్రాహ్మణులు తృప్తి చెంది ఊరుకోలేదు. ఇంకొంత ముందుకు సాగి భగవంతుడు కూడా వాటిని సృష్టించలేదు అని అన్నారు. పూర్వ మీమాంస కర్త జైమిని ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. తన సిద్ధాంతాన్ని బలపరచటానికి ఆయన చేసే వాదన చాలా విచిత్రంగా ఉంటుంది. ఆ వైచిత్ర్యాన్ని తెలుసుకోవాలంటే వాటిని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

బ్రాహ్మణ తత్వజ్ఞాన గ్రంథమైన ఈ పూర్వ మీమాంసలోనే వేదాలు అపౌరుషేయాలు అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఆ గ్రంథం నుంచి తీసిన ఈ క్రింది ఉదాహరణలు ఆ వాదన స్వభావాన్ని విశదపరుస్తాయి.

పూర్వ మీమాంస గ్రంథ రచయిత జైమిని, మొదటగా నైయాయికుల వాదనను చర్చించి "వేదాలు పరమేశ్వర కృతాలు" అని చాటే 'నైయాయిక' వాదాన్ని స్పష్టపరుస్తున్నాడు.

మీమాంసకుల వాదం ఈ విధంగా ఉంది :

"మాట్లాడేందుకు అవసరమైన శరీర అంగాలు అంగుడు మొదలైనవి లేనటువంటి నిరాకారుడైన పరమేశ్వరుడు (భగవంతుడు) అక్షరాలను ఉ

చ్ఛరించలేదు. కాబట్టి వేదాక్షరాలను అతడు ఉచ్చరించినట్లు చెప్పడానికి వీలులేదు.

(నైయాయికులకు సమాధానం ఇచ్చే) ఈ అభ్యంతరం తృప్తికరంగా లేదు. ఎందువల్లనంటే పరమేశ్వరుడు అశరీరుడైనప్పటికీ తన లీల చేత, తనను ఆరాధించే భక్తుల కోసం, వారి ననుగ్రహించి లీలామానుష విగ్రహుడై వీటిని సృష్టించి ఉండవచ్చు గదా! ఫలితంగా వేదాలు వ్యక్తులెవ్వరూ రచించలేదనే సిద్ధాంతాన్ని బలపరచే వాదం అనిశ్చితంగా నిలిచిపోయింది."

తర్వాత మీమాంసకుల సిద్ధాంతాన్ని బలపరుస్తూ ఆయన తన వాదాన్ని కొనసాగిస్తున్నాడు.

"ఇప్పుడు నేను ఈ చిక్కులన్నిటినీ విడదీస్తాను రుజువు చేయవలసి ఉన్న పౌరుషేయత్వానికి (వైయక్తిక రచయిత అనే భావంలో వచ్చినది) అర్థం ఏమిటి? (1) మనలాంటి మానవులు రోజూ ఉచ్చరించే విధంగానే ఒక వ్యక్తి నోటి గుండా నిరంతరాయంగా వేదాలు (వాటి ఉత్పన్నత) వెలువడ్డాయా? లేక (2) మనలాంటి వ్యక్తులు ఏ ఉద్దేశంతో ఒక గ్రంథాన్ని రచిస్తారో అదే విధంగా అనేకమైన ఆధారాల ద్వారా సముపార్జించిన విజ్ఞానాన్ని వ్యక్తపరచడానికి ఇది ఒక ఏర్పాటా? ఇందులో మొదటిదే ఉద్దేశ్యమయితే, ఇక ఎటువంటి వివాదానికీ ఆస్కారం ఉండదు.

రెండవ అర్థమే ఉద్దేశించినట్లయితే నాకు కొన్ని సందేహాలున్నాయి. వేదాన్ని (1) దాని అనుమాన ప్రమాణాన్ని బట్టి ప్రమాణీకృతమైనదిగా భావిస్తున్నారా, లేక (2) అతీత సమాచార (ఆగమబలం) శక్తులవల్ల సృష్టింపబడింది కాబట్టి దానిని ప్రమాణంగా భావిస్తున్నారా, అని. ఇందులో మొదటి ప్రత్యామ్నాయం (ఎ) అంటే, ఊహాత్మకతను బట్టి వేదం

ప్రామాణికతను సంతరించుకున్నదని చెప్పడం సరికాదు. ఎందుచేతనంటే, ఈ సిద్ధాంతాన్ని (ప్రమాణంతో ప్రమేయంలేని ఊహాత్మక రచనలైన) మాలతీ మాధవం లేదా అలాంటి ఇతర లౌకిక గ్రంథాలకు అన్వయిస్తే అది వీగిపోతుంది. అలా కాకుండా (బి) వేదంలో చెప్పిన విషయాలు, ప్రామాణికత గల ఇతర గ్రంథాలలోని విషయాల కంటే విశిష్టమైనవి అని అంటే ఈ వివరణ కూడా ఒక తాత్వికుని తృప్తి పరచలేదు. ఎందుకంటే, ఏ ఇతర సాక్ష్యంతోనూ ఆధారంతోనూ కూడా నిరూపించడానికి వీలుకానట్టి విషయాలను నిరూపించేవిగా వేద వాక్యాలను నిర్వచించటం జరిగింది.

ఈ వేదవాక్యాలు, ఇతర సాక్ష్యాధారాల ద్వారా రుజువు చేయగలిగిన విషయాలను రుజువు చేయడం కంటే అధికంగా మరేమీ చేయటం లేదని మనం నిరూపించగలిగితే అది ఎలా ఉంటుందంటే ఎవరైనా తన తల్లి గొడ్రాలు అని చెప్పుకున్నట్టుగా (విరుద్ధంగా) ఉంటుంది.

పరమేశ్వరుడు లీలామానుష విగ్రహుడై నాడని ఒప్పుకున్నప్పటికీ అతడు ఇంద్రియాతీతంగా వస్తువులను తెలుసుకోగలడనుకోవడం ఊహించలేని విషయం. ఎందుకంటే తన నుండి దూరంగా వుంచిన వస్తువులను, ఆ సమయంలో ప్రకృతిలోనే లేనటువంటి వస్తువులను, ఎటువంటి సాధనాలు లేకుండా ఉన్న పళంగా ఇంద్రియాతీతంగా తెలుసుకోవడం ఎలా సాధ్యం? ఆ పరమేశ్వరుని కళ్ళకూ ఇతర ఇంద్రియాలకూ మాత్రమే అలాంటి జ్ఞానాన్ని పొందింపచేసే (గ్రహించగల) శక్తి ఉన్నదని భావించాలా? ఎందుచేతనంటే, ఎవరైనా తాము ఇంద్రియాల ద్వారా గ్రహించిన వాటికి సంబంధించి మాత్రమే భావనలు ఏర్పరచుకోవడం ఉంది.

డా॥బి.ఆర్.అంబేద్కర్ వేదాల మీద హేతుబద్ధంగా, శాస్త్రీయంగా తార్కికంగా, లోతుగా అధ్యయనం చేసిన గొప్ప మేధావి. ఆలోచనాపరుడు,

వివేచనాపరుడు ఆయన దినచర్యలోని క్రమశిక్షణే ఇంత లోతైన అధ్యయనానికి అవకాశం కల్పించింది. అంత క్రమశిక్షణ వున్న వ్యక్తి భారతదేశంలో మరొకరు లేరు అనేది సష్టనిష్టమైన అంశం. ఆయన పరిశోధనలన్ని ప్రమాణ బద్ధంగా, హేతుబద్ధంగా వుంటాయి. అందుకే వీటికి సమాధానాలు సాంప్రదాయ వాదులు ఇవ్వలేకపోయారు. అంబేద్కర్ గ్రంథముల మీద ప్రపంచ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. ఒక విషయాన్ని ప్రతిపాదించడానికి అనేక ఉపపత్తులు అనేక ప్రమాణాలను ఆయన చూపిస్తారు. అందుకు ఆయన రాత్రింబగళ్ళు ఈ పరిశోధనల్లో మునిగిపోయి సత్యాన్ని వెలికి తీసారు. ఆర్.ఎస్.ఎస్., విశ్వహిందూ పరిషత్ వంటి అనేక సంస్థలు హిందూ సాంప్రదాయ వాదాన్ని ఎంత ప్రచారం చేసినా అంబేద్కర్ నిరూపించిన సత్య నిష్టమైన అంశాలమీద హేతుబద్ధమైన అంశాల మీద వారు ప్రతిపాదన చేయలేకపోయారు. ఈనాటి దళిత బహుజన, మేధావులందరికి ఆయన పరిశోధనాంశాలు పఠనీయమైనవి, ఆచరణీయమైనవి అని తెలుసుకోవాలి. నియమబద్ధమైన ఆయన దినచర్య గురించి దేవీదయాళ్ గారు చెప్పిన మాటలను విందాము.

సమయ పాలన

బాబాసాహెబ్ టిఫిన్ చేసే సమయం దాదాపుగా ఉ॥ 9గం॥ల నుండి 9.30 గం॥ల మధ్య వుండేది. ఆఫీసులోని మేజా ముందు కూర్చుని అవసరమైన పేపర్లు చూస్తూ ఉండేవారు. ఒకవేళ ఆఫీసుకి వెళ్ళేందుకు కొంత సమయం పట్టేట్లయితే ఏదో ఒక పుస్తకం లేదా అవసరమైన పేపరు చేతిలోకి తీసుకొని చదువుకుంటూ అరుగు మీద కూర్చునేవారు. ఆ సమయంలో దూరం నుండి ఆయన దర్శనార్థం ఏదో ఒక పనితో వచ్చిన వారితో కలిసి మాట్లాడేవారు. ఎవరికైతే చిన్న చిన్న పనులుంటాయో వారికి

ఆ సమయం చాలా ఉపయోగపడుతుండేది. అపుడప్పుడు కారులో కూర్చుని కూడా ప్రజలతో అవసరమైన మాటలు మాట్లాడుతుండేవారు. ఆయన 9.45ని॥లకు ఆఫీసుకు వెళ్తూ ఒకటి రెండు పుస్తకాలు తీసుకెళుతుండేవారు. రైలులో వెలుతున్నప్పుడు కూడా ఆయన చదువుకుంటుండేవారు. చేతిలో పుస్తకం లేకుండా ఎవరూ ఆయనని చూసి ఉండరు. కొన్ని సార్లు ఆయన ఆఫీసుకి ముందుగా వెళ్ళేవారు. ఆయన వెళ్లేటప్పటికి అటెండర్లు కూడా వచ్చేవారు కాదు. జీవితాంతం బాబాసాహెబ్ తన పనుల్ని కచ్చితమైన సమయంలో చేసేవారు. అమెరికా, ఇంగ్లండులలో బారిస్టర్ వృత్తిలో ఉన్నప్పుడు కచ్చితమైన సమయానికి కోర్టుకి వెళ్ళేవారు. ఛగన్‌లాల్ అనే వ్యక్తి ఆ సమయంలో బాబాసాహెబ్ దగ్గర పనిచేసాడు. ఆయన నాతో ఒకసారి ఇలా చెప్పారు. "బాబాసాహెబ్ బారిస్టర్‌గా పనిచేసేటప్పుడు నేను టైపు చేసి పెట్టేవాడిని. ఆయన కోర్టుకి వెళ్ళే దారిలో నా ఇల్లు ఉండేది. దారిలో నన్ను కారులో ఎక్కించుకొని వెళ్ళేవారు. ఆయన సమయపాలనలో ఎంత నిక్కచ్చిగా ఉంటారంటే నిమిషాల్లో కూడా ఎప్పుడు తేడా వచ్చేది కాదు. నేను అన్న పానాలు ముగించుకొని ఆయనకోసం ఎదురుచూస్తుండే వాడిని. కారు హారను కచ్చితమైన సమయానికి మోగేది. కోర్టు సమయంలో రెండు పనులు చేసేవారు. ఒకటి బార్ రూమ్‌లో కెళ్లి చదవడం. రెండు హోటల్లో మధ్యాహ్నం టీ తాగడం. దీని గురించి డాక్టర్ సాహెబ్ ఒకసారి ఇలా అన్నారు.... నేను కచ్చితంగా 1 గంటకి రోజూ నామోరీనస్ హోటల్లో ఇటాలియన్ శైలిలోని టీ తాగడానికి వెళ్ళేవాడిని. హోటల్లో ప్రతిరోజు ఒకే చోట కూర్చునేవాడిని. అక్కడ పనిచేసే సిబ్బందికి నాపై ఎంత నమ్మకమంటే నేను రాను అని ఊహించడానికి కూడా సిద్ధపడేవారు కారు. అందువలన వారు నేను రోజూ కూర్చునే కుర్చీని ఖాళీగా ఉంచేవారు. అక్కడ ఎవరినీ కూర్చోనిచ్చేవారు కాదు. ఆయన నవ్వుతూ ఒక్కోసారి

ఎప్పుడైనా దొంగచాటుగా వెళ్ళేవాణ్ని. అప్పుడు కూడా ఆ కుర్చీ ఖాళీగానే ఉంటుంది. కచ్చితమైన సమయంలో పనులు చేయడం అనేది మహాపురుషుల లక్షణం" అని నాతో చెప్పాడు.

మధ్యాహ్న భోజనం

మధ్యాహ్నం 1.30ని॥లకి బాబాసాహెబ్ ఆఫీసు నుండి ఇంటికి వచ్చేవారు. రావడంతోనే భోజనానికి ఉపక్రమించేవారు. భోజనం చాలా సాదాసీదాగా ఉండేది. అందులో చపాతీ, కూరగాయలతో ఒకకూర, మాంసంతో చేసిన సూప్, కొన్ని పండ్లు ఉండేవి. అన్నం రోజూ తినేవారు కాదు. ఎప్పుడైనా అన్నం వండినప్పుడు దాంతో పాటు పప్పు వండేవారు. మొదట్లో వారంలో 4, 5 సార్లు తినేవారు. తర్వాత అతి కష్టం మీద వారానికి 2 సార్లు తినేవారు. బాబాసాహెబ్ భోజనం ఎలా ఉన్నా తినేవారు. రుచిలో ఎలాంటి తేడా ఉన్నా ఆయన పట్టించుకునేవారు కాదు. ఆయన ఆ సమయంలో భోజనం గురించి ఇలా చేప్పేవారు. "మా నౌకరు భోజనం నిర్లక్ష్యంగా తయారు చేసే వాడు. కూరలో ఉప్పు వేసేవాడు కాదు. అప్పుడప్పుడు కూరలో ఉప్పు ఎక్కువ వేసేవాడు. కూరలో కారం ఎక్కువేసేవాడు. కారం నాకు ఆరోగ్యానికి భంగం కలిగించేది. కానీ నేను ఎప్పుడూ ఆయన్ని ఏమీ అనేవాణ్ణి కాదు నాముందుకి భోజనం ఎలా వస్తుందో అలా నేను భోజనం చేసేవాడిని. తిండి తినే విషయంలో నేను ఎప్పుడూ బాధ పడేవాడిని కాదు. భోజనం రోజూ ఒకలాగే తయారయేది". గుజరాతీ వాళ్ల వంటను ఆయన ఇష్టపడేవారు. అలాగే మద్రాసు ఉప్మాని కూడా ఇష్టంగా తినేవారు. గోధుమ రొట్టెకన్నా, సజ్జ రొట్టెని ఇష్టపడేవారు. బాబాసాహెబ్ ఒకసారి ఇలా అన్నారు... నాకు జనం మీద కోపం వస్తుంది. వాళ్ళు ఏదైనా చేస్తే బావుంటుంది. కానీ ఏమీ చేయకుండా అరుస్తుంటారు.

ధనం లేకపోవడంతో వారి జీవితం బాగుండటం లేదు. నెలకి ఒక మనిషి సగటు ఖర్చు రూ. 200 సరిపోతాయి. నేను హైకోర్టులో ఉన్నప్పుడు నా తిండి ఖర్చు ఉండేది. హైకోర్టులో టీ, ఆమ్లెట్, టోస్టు అన్నీ కలుపుకొని ఒక రూపాయి. అణాకి టీ ఇచ్చేవారు. సాయంత్రం ఒక రూపాయికి భోజనం దొరికేది. ఇంతకంటే ఒక మనిషికి ఏం కావాలి? ఇదే నాకు అర్థం అయ్యేదికాదు. రష్యా జీవన విధానాల గురించి ఆయన ఒకసారి ఇలా అన్నారు "రష్యా వారి జీవన విధానం పందుల జీవన విధానాన్ని పోలి ఉంటుంది. తినడం, లావు పెరగడం. అందుకే ప్రతిరోజు వారికి కనీసం 10 పేజీలు ఏదో ఒక విషయంపై వ్రాయకపోతే అన్నం దొరకదు అనే చట్టం తీసుకొస్తే బావుంటుంది అని చెప్పేవారు.

బాబాసాహెబ్ భోజన ప్రియులు కారు. వారి పోరాటమయమైన జీవితం వారిని ఆ విషయాల మీద నుండి ఏకాగ్రతను తగ్గించేసింది. మొదట్లో బాగా వండిన భోజనం తినేవారు. వంట కూడా తెలుసు. బాబాసాహెబ్ వండిన వంట చాలా రుచిగా ఉండేది. అందరూ ఆయన వంటని మెచ్చుకొనేవారు కూడా. అవకాశం దొరికినప్పుడల్లా వారు వంట చేసి ఎవరినో ఒకరిని భోజనానికి పిలిచేవారు. ఎప్పుడు ఒంటరిగా తినేవారు కాదు. నేను నా డైరీలో ఒక సందర్భంలో ఇలా వ్రాశాను "3 సెప్టెంబరు 1944లో బాబాసాహెబ్ 7 రకాల వంటలతో భోజనం స్వంతంగా వండారు. ఆ వంట చేయడానికి ఆయనకి 3 గంటలు పట్టింది. నాకు తర్వాత తెలిసింది ఏమంటే" బాబాసాహెబ్ తన స్నేహితురాలు మినాందేవీ శివరాజ్‌ని భోజనానికి ఆహ్వానించారు. ఆమెను సన్మానించడానికి ఆయన ఆరోజు స్వంతంగా వంటచేసారు. బాబాసాహెబ్‌తో ఆయన మిత్ర బృందం కూడా ఆరోజు భోజనం చేసారు. ఆరోజు బాబాసాహెబ్ వంటచేసేటప్పుడు ఉన్నతాధికారి అయిన సెక్రటరీ మరియు మరొక ఆఫీసరు అవసరమైన

పనిమీద ఆయనను కలిసేందుకు వచ్చారు. వారికి ఈరోజు కలవడం కుదరదని చెప్పటం జరిగింది. దానితో వారు తిరిగి వెళ్ళిపోయారు. అయితే అప్పుడు శ్రీమతి శివరాజ్ కూడా అక్కడికి వచ్చారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు, కార్మికమంత్రి స్వయంగా వంట చేస్తున్నారంటే ఆమె నమ్మలేకపోయారు. ఆయన్ని చూడడానికి ఆమె నేరుగా వంటగదికి వెళ్ళింది.

డాక్టర్ సాహెబ్ వండటంలో ఎంత నిమగ్నమయి పోయారంటే వచ్చిన శ్రీమతి శివరాజ్‌ని గమనించలేదు. బాబాసాహెబ్‌కి శ్రీమతి శివరాజ్ వచ్చిన విషయం తెలుపగానే వెంటనే బాబాసాహెబ్ ఆమెతో "నేను అన్నం వండే పనిని మీ పరీక్షకు, మిరిచ్చే కాంప్లిమెంట్ కోసం మాత్రం తయారు చేయడం లేదు. మీ మీద గౌరవంతో నేనే స్వయంగా వండాలనుకున్నాను" అని అన్నారు.

భోజనం తయారయింది. అన్నం తినే గదిలో పెద్ద మేజా బల్ల ముందు అందరూ చుట్టూ కూర్చున్నారు. బాబాసాహెబ్ ప్రజల సమక్షంలో చాలా అప్రమత్తంగా ఉండేవారు. ఎప్పుడైనా అలాంటి విందులు జరిగినప్పుడు తనతో పనిచేసే వారిని కూడా ఆయనతో పాటు కూర్చోబెట్టేవాడు. భోజనమే కాకుండా మాకు వారి సంభాషణ విన్న ఆనందం కూడా కలిగేది. బాబాసాహెబ్ భోజన సమయంలో చాలా చాలా ప్రత్యేకమైన విషయాలు కూడా మాట్లాడుతుండేవారు. ఆ విధంగా ఆరోజు కూడా ఒక సంభాషణ జరిగింది. బాబాసాహెబ్ తన కుటుంబ జీవితపు సుఖవంతమైన కథ వినిపించారు. సాధ్వి రమాబాయి గారి గురించి చెప్తూ – ప్రేమాశ్రువులతో కూడిన కళ్ళతో ఇలా అన్నారు. "నా భార్య చాలా బాగా వంట చేసేది. ఆమె వంట చేయటంలో చాలా గొప్ప నేర్పరి. చాలా రకాలుగా వంట తయారు చేసేది. నేను ఆరోజుల్లో చాలా బాగా తినేవాడిని క్రీ.శ. 1927లో

ఆమె జబ్బుపడిన తర్వాత వంట చేయలేకపోయేది. ఆ తర్వాత నేను నా అలవాటు మానుకొని ఎలాంటి తిండి అయినా తినే విధంగా మారిపోయాను. ఆమె చాలా గొప్ప స్త్రీ అని మాతో చెప్పారు.

మధ్యాహ్న భోజనం తర్వాత బాబాసాహెబ్ కొంత సేపు విశ్రాంతి తీసుకునేవారు. ఆ సమయంలో కూడా నిద్ర పోయేవారు కాదు. ఏదో ఒక పుస్తకం తీసుకొని చదువుతూ ఉండేవారు. గంట లేక గంటన్నర విశ్రాంతి తర్వాత ఆఫీసుకి సంబంధించిన ముఖ్యమైన పనులు చూసేవారు. లేకపోతే ఏదో ఒకటి రాసుకుంటూ 5 గం॥ల నుంచి 5.30 గం॥వరకు గడిపేవారు. ఆ తర్వాత బాల్కనీలో లేక లాన్‌లోని గడ్డిలో కూర్చునేవారు.

అంబేద్కర్ అస్పృశ్యత నివారణోద్యమం, కుల నిర్మూలనోద్యమంలో భాగంగానే పరిశోధనంతా చేశారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ తాత్వికుడు ఆయన సోక్రటీస్, ప్లాటో, అరిస్టాటిల్ బుద్ధుని అంతటివాడు. అంబేద్కర్ భారతీయ అవైదిక దర్శనాలనన్నింటిని అధ్యయనం చేశాడు. చార్వాక వాదం, బౌద్ధవాదం, జైనవాదం, సాంఖ్యవాదంలోని హేతువాద భావజాలాన్ని ఆయన లోతుగా తెలుసుకున్నారు. వైదిక గ్రంథాలుగా చెప్పబడుతున్న వేదాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, అరణ్యకాలు, బ్రాహ్మణాలు, పురాణాలు, భగవద్గీతలన్నింటిని ఆయన హేతువాద లౌకికవాద దృష్టితో అధ్యయనం చేశారు.

నిజానికి బాబాసాహెబ్ డా॥బి.ఆర్.అంబేడ్కర్ వ్యక్తిత్వం బహుముఖమైనది. ప్రధానంగా ఆయన తాత్వికులు. తత్వశాస్త్ర అధ్యయనంలో ప్రసిద్ధుడైన వ్యక్తి మిగిలిన రంగాల్లో కూడా అదే సామర్థ్యాన్ని పొందేవరకు ఆగడు, నిద్రపోడు. తాత్వికుడైన వ్యక్తి ముందు తన్నుతాను తెలుసుకుంటాడు. తరువాత తన చుట్టూవున్న సమాజాన్ని కూడా

తెలుసుకుంటాడు. తనకి, సమాజానికి ఉండే అంతఃసంబంధాలను అధ్యయనం చేస్తాడు. సమాజానికి అంతః ప్రకృతైన రాజ్యాన్ని, దాని అంగమైన ప్రభుత్వాన్ని, వాటి పునాదుల్ని పరిశోధిస్తాడు. వాటికి, తనకి వుండే వైరుధ్యాన్ని బయటకు తీస్తాడు. ఇదంతా నిరంతరంగా సాగిస్తాడు. ఈ దృష్టితో చూసినపుడు భారతావనిలో బుద్ధుని తరువాత అంత లోతైన వ్యక్తిత్వం అంబేద్కర్‌దే.

అంబేద్కర్ ఈ అవగాహనతోనే 1927 డిసెంబర్ 25న మహద్ చెరువు పోరాటంలో భాగంగా మనుస్మృతిని దహనం చేశారు. అది భారతదేశ సాంస్కృతిక విప్లవానికి నాంది పలికింది. మనుస్మృతిని అమానుషమైన గ్రంథంగా డా॥బి.ఆర్.అంబేద్కర్ నిరూపించారు. అసలు మనుస్మృతి ఏమి చెబుతుందంటే

బ్రాహ్మణాది వర్ణముల సృష్టి

"లోకానాం, తువివృద్ధ్యర్థం ముఖబాహూరుపాదుతః
బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రం చ నిరవర్తయత్"

తా॥ భూలోక విస్తారమును కోరినవాడై బ్రహ్మ తన ముఖం నుండి, బాహువుల నుండి, ఊరువుల నుండి, పాదముల నుండి వరుసగా బ్రాహ్మణులను, క్షత్రియులను, వైశ్యులను, శూద్రులను సృజించెను. (ఆధ్యాయం 1-31వ శ్లోకం)

సమాజంలో ఒకానొక దశలో తలయెత్తి స్థిరపడిన వర్ణవ్యవస్థ చారిత్రాక వరిణామ ఫలితంగా ఏర్పడింది కాక సృష్ట్యాదియందు దైవ నిర్ణయానుసారం ధర్మ బద్ధంగా ఏర్పడింది అని చెప్పటానికి పూనుకొన్న ధర్మకర్తలలో మనువు ఒకడు. చాతుర్వర్ణాలకు నిర్దిష్టమైన జీవన విధానాన్ని

నిర్దేశించి, భారతీయ సామాజిక వ్యవస్థలో అసమానతలకు ఉక్కు పునాదులు నిర్మించాడు.

బ్రాహ్మణుడు

"అధ్యాపనం చాధ్యయనం యజనం యజనం తథా
దానం ప్రతిగ్రహంచైవ బ్రాహ్మణనామ కల్పయత్"॥

వేదములను శాస్త్రములను చెప్పుటయు, తాము చదువుటయు, యజ్ఞములు చేయుటయు, చేయించుటయు, దానము గ్రహించుటయు ఈ ఆరు కర్మలను బ్రాహ్మణునికి ఏర్పరచెను.

యీ కర్మలనాచరించు బ్రాహ్మణుడు యీనాడు ఒక్కడైన లేడు. కాలం మారింది. కర్మలు మారినాయి. బ్రాహ్మణుడుకూడా చెప్పులు కుట్టి జీవనం చేస్తున్నాడు. కాని బ్రహ్మణ కులం ముద్ర మాత్రం పోలేదు. కులం వృత్తిని బట్టిగాక యీనాడు జన్మని బట్టి స్థిరీకరింపబడింది. అందుకే వేమన అంటాడు.

కులముచేతబట్టి గుంపించనేటికి
పాడు ఉన్న చోట ప్రబలు విత్తు
ఏటికులములింక ఎక్కడిద్విజుడయా?

యీ నగ్నసత్యం యీనాడు తెలిసికొనిగూడ ఇంకా కులాన్ని అంటి పెట్టుకుని చూట్టూ ఉన్న మానవులను హీనంగా చూస్తున్నారు. ఇది న్యాయమా?

క్షత్రియ ధర్మం

"ప్రజానం రక్షణం దాన మిజ్యాధ్యయన మేవ చ
విషయేష్వ ప్రసక్తిశ్చ క్షత్రియస్య సమాసతః"

ప్రజాసంరక్షణం, దానము, యాగముచేయుట, వేదాధ్యయనం, విషయము లందాసక్తి లేకుండుట, ఇవి క్షత్రియ ధర్మములు.

ఈనాడు రాజులు లేరు రంగప్పలు లేరు. అయినా రాజవంశాలు మావి అని విర్రవీగుచున్నవారు ఉన్నారు. రాచరికపు వ్యవస్థ కూకటి వేళ్ళతో పెల్లగింపబడింది. రోషం దర్భం మాత్రం ఆ వంశాలకు సంబంధించిన కొందరిమీద పెత్తనం చేస్తుంది.

వైశ్యులు

"పశూనాం రక్షణం దాన మిజ్యాధ్యయన మేవచ
వణికృథం కుసీదం చ వైశ్యాన్య కృషి మేవ చ"

గోసంరక్షణం, దానము, యాగములు చేయుట, వేదాధ్యయనం చేయుట నీటి మార్గమున- భూమార్గమున వ్యాపారము చేయుట, వడ్డీ జీవనం, వ్యవసాయం, ఇవి వైశ్యుల ధర్మం.

భారతదేశంలో ప్రసిద్ధిచెందిన మతాలను ఆర్థికంగా పోషించింది వైశ్యులు. అయితే బౌద్ధం వీరికి సమాన గౌరవాన్ని ఇవ్వగా-హిందూమతం మూడవ స్థానం యిచ్చి సామాజిక గౌరవం లేకుండా చేసింది.

అయితే వ్యవసాయం వైశ్యుల చేతినుండి, శూద్రులకెప్పుడో రాగా, ఈ రోజు వ్యాపారం కూడా కేవలం వారి చేతుల్లోనే లేదు.

శూద్రులు

"ఏక మేవ తు శూద్రస్య ప్రభుః కర్మనమాదిశేత్,
ఏతేషా మేవ వర్ణానాం శుశ్రూషా మనసూయయా"

పై వర్ణముల వారిని గుణనింద చేయక వారికి శుశ్రూష సల్పుటయే శూద్ర ధర్మం.

సమాజంలో అధిక సంఖ్యాకులై యుండి ఉత్పత్తిలో ప్రధాన పాత్రను వహించినప్పటికీ పరాన్నభుక్కులైన బ్రాహ్మణసేవయే జీవిత పరమార్థంగా వారికి చెప్పిన మనువు–బ్రాహ్మణులచేత ఉన్నత ధర్మకర్తగా కీర్తింపబడుటలో వింత లేదు కదా!

"భూతానాం ప్రాణినఃశ్రేష్ఠాః ప్రాణినాం బుద్ధిజీవినః
బుద్ధిమత్సునరాః శ్రేష్ఠా నరేషు బ్రాహ్మణాః స్మృతాః"

సకల భూతారబ్ధములైన స్థావరజంగమరాశులలో ప్రాణులు శ్రేష్ఠులు, ప్రాణుల లోపల బుద్ధిజీవులు శ్రేష్ఠులునీ, బుద్ధిజీవులలో మానవులు శ్రేష్ఠులు, మానవులలో బ్రాహ్మణులు శ్రేష్ఠులు.

ప్రాణుల్లో– బుద్ధిజీవులు, బుద్ధిజీవుల్లో– మానవులు, మానవుల్లో– బ్రాహ్మణులు, బ్రాహ్మణుల్లో బ్రహ్మవేత్తలు శ్రేష్ఠులంటున్నారు.

మరి ఈ అత్యుత్తముడైన బ్రాహ్మణవేత్త ఉత్తముడైన మానవుణ్ణి అస్పృశ్యుడని, అంటరానివాడని, చూడరానివాడని, వినరాని వాడని చెబుతూ, ఆవుని, కుక్కని, ఎద్దుని, ఎలుకని ఒకటేల సర్వజంతుజాలాన్ని పూజిచేస్తాడెందుకో?

ఉత్తముండు

ఇంకా బ్రాహ్మణుని గొప్పతనాన్ని గూర్చి మనువు ఏం చెప్పుచున్నాడో చూడండి.

ఉత్తమాంగమగు శిరము నుండి పుట్టుట వలనను. వేదములు ధరించుట వలనను, క్షత్రియాది వర్ణములకు ధర్మోపదేశము చేయుట వలనను వర్ణములకెల్ల బ్రాహ్మణుడు ప్రభువు.

అట్టి బ్రాహ్మణుని బ్రహ్మదేవుడు, హవ్యకవ్యముల నొనర్చు నిమిత్తమై తప మొనర్చి సర్వజగద్రక్షణకై తన మోమునుండి పుట్టించెను"

ఏ బ్రాహ్మణుని మోము మూలమున వేల్పులు తమ కొసగబడు హవ్యమును భుజింతురో అంతకంటే నెక్కువయైనది ఏమి ఉన్నది?

విద్య

తరతరాలుగా విద్యా విత్తమును గుత్తుకు తీసికొని విద్య చెప్పు ఆర్హత తమకొక్కరికే ఉన్నదని చాటి చెప్పుకొని, గురుపీఠాన్ని స్థాపించుకొని, శూద్రులకు, అస్పృశ్యులకు స్త్రీ లోకానికి, విద్యా గంధమంటకుండా మానవ నాగరికతకు దూరంగా నెట్టి వేసి విజ్ఞానాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని సమాజం మీద పెత్తనం చేసిన యీ వర్గం యొగ్య, అయోగ్యతల పేరుతో, ద్వేషం అసూయాహంకారాలతో ఆగ్రవర్ణాలకే విద్య చెప్పుకుంటూ జాతిపతనానికి కారకులయ్యారు.

"విద్యయైన నమం, కామం, మర్తవ్యం బ్రహ్మవాదినా
ఆపద్యపి హి ఘోరాయాం న త్వేనా మిరిణేవ సేత్"

1. **"ఉత్తమాంగోద్భవా జేష్ఠాద్బ్రాహ్మణశ్చైవ ధారణాత్,**
సర్వసైవాస్య సర్గస్య ధర్మతో బ్రాహ్మణః ప్రభుః"

2. **"తం హి స్వయం భూ స్వాద్ధాస్యాత్త పస్తప్తాతోఽసృజత్,**
హవ్యకవ్యాభి వాహ్యాయ సర్వస్యాస చ గుప్తయే"

3. **"యస్యాస్యేన సదాశ్నంతి, హవ్యాని త్రిది నౌకః**
కవ్యానిచైవ పితరః కింభూత మధికం తత"

(2-అ, 93,94,95 శ్లోకములు)

యోగ్యుడైన శిష్యుడు దొరకనప్పుడు వేదాధ్యాపకుడు అట్టి విద్య తోడ దాను మృతినొందుటయే మేలు. ఎంత ఘోరమైన ఆపద వచ్చినను విద్యను చవిటినేలయందు విత్తకుము (అనగా ఆ పాత్రున కొసంగకుము) అంటూ యింకా.

గురుపుత్రుడు, శూశ్రూష చేయువాడు. వైదిక విద్య నేర్పువాడు. పరిశుద్ధుడు, బంధువు, చెప్పినది గ్రహించుట యందును. జ్ఞప్తియందుంచుకొనుట యందును సమర్థుండు ద్రవ్య మియ్యగలవాడు. మేలు గోరువాడు, యీ పదుగురికిని, దక్షిణగైకొనక సమర్థుండు, ద్రవ్యమియ్యగలవాడు. మేలు గోరువాడు. యీ పదుగురిని, దక్షిణగైకొనక చదువు చెప్పవలయును. ఎవనికి ధర్మము, అర్థము రెండునులేవో, శూశ్రూషయు లేదో అట్టి వానికి జెప్పిన విద్య చవిటి చేనులో విత్తిన విత్తనమువలె వ్యర్థమగును కాస అట్టి వానికి విద్య చెప్పదగదు.

ఈ విధంగా, మానవాభ్యుదయానికి జీవమైన విద్యను కొంతమందికే పరిమితం చేసిన మనువు, మనువు అనుయాయులు, కొన్ని వందల సంవత్సరాలు మానవ వికాసానికి అడ్డుగోడగా నిలచారనుటలో అత్యుక్తి లేదు.

ప్రశ్నిస్తే పాషండుడు

ప్రశ్నించడం వల్లనే మానవుడు యీ విశ్వతత్వాన్ని కనుగొనగలిగాడు. ప్రశ్న జ్ఞానాన్ని, ప్రాభవాన్ని, ప్రగతిని, బుద్ధిని, విద్యను విస్తృతపరుస్తుంది. విద్వత్తును పెంచుతోంది. ఆ ప్రశ్నను ఆపితే అభివృద్ధిలేదు. జడత్వం వస్తుంది. అజ్ఞానం, ఆవిద్య తాండవమాడతాయి. భావదాస్యం ప్రబలి, మనిషి పురోగమనం లేక తిరోగమించ వలసి వస్తుంది. మానవ ధర్మాన్ని, మానవత్వాన్ని మన్ను పాలు చేస్తున్న మను ధర్మాన్ని, ఎదిరిస్తే

వెలివేయమంటున్నాడు మనువు.

"యో వమన్యేత తేమూలే హేతు శాస్త్రాశ్రయాద్విజః
ససాధ్భిర్బహిష్కార్యో భి నాస్తికో వేదనిందకః"

(2వ అధ్యాయం, 11వ శ్లోకం)

4. **"ఆచార్య పుత్రశుశ్రూషుర్జ్ఞానదో ధార్మిక శ్శుచిః**
ఆప్తశ్శక్తో ర్థదస్సా ధుస్స్వాధ్యాప్యా దశ ధర్మతః" (2-అ,109)

5. **"ధర్మార్థ యత్ర నస్యాతాం శుశ్రూషా వాపి తద్విధా,**
త్రత విద్యానవస్తవ్యా శుభం బీజమివోషరే" (2-అ,112)

ఏ ద్విజుడు ప్రమాణములైన శృతిస్మృతులను హేతు తర్కవాదముచే చర్చించుచు దూషించునో, అట్టి నాస్తికుని, వేదదూషకుని సాధువులు బహిష్కరింపవలయును.

"శ్రుతిస్తువేదోవిజ్ఞేయాధర్మశాస్త్రం తువైస్మృతిః
తే సర్వార్థేష్వమీమాం స్యే తాభ్యాం ధర్మోహి నిర్బభౌ"

(2వ అధ్యాయం, 10వ శ్లోకం)

వేదములు శ్రుతి అనబడు ధర్మశాస్త్రములు, స్మృతియనబడు ఆ రెండింటినిలోని విషయములను గూర్చిప్రతికూల తర్కములు. సేయరాదు. ఆ రెండింటి చేత ధర్మము మిక్కిలి ప్రకాశితమయ్యెను.

ఈ విధంగా భావదాస్య శృంఖాలాలు మనుష్యులకు తగిలించి, మానవాభ్యుదయానికి మూలమైన ప్రశ్నను భారతదేశ మనస్తత్వంలోనే చంపి గొప్ప మనస్తత్వాన్ని పెంచి పోషించారు.

ప్రశ్నించకపోతే పరలోకం (స్వర్గం)

అగ్రవర్ణాలకు, అధికారాన్ని, అధ్యాపనాన్ని, అధ్యయనాన్ని, గౌరవాన్ని, సుఖాన్ని, అన్ని వర్ణాలను దోచుకునే అధికారాన్ని ఇహలోకంలో కల్పించి, శూద్రులను మాత్రం నీచంగా, దీనంగా, హీనంగా బ్రతుకుతూ, అగ్రవర్ణాలకు బానిసలై కష్టాలను, నష్టాలను భరిస్తూ వారికి సేవలు చేసుకొంటూ ఈ లోకంలో బ్రతికితే పరలోకంలో సౌఖ్యం అని మనువు ఎరవేస్తున్నాడు.

"శ్రుతిస్మృత్యుదితం ధర్మమనుతిష్ఠన్ హి మానవః
ఇహకీర్తి మవాప్నోతి ప్రేత్యచానుత్తమం సుఖమ్॥ (అ-2-9వ శ్లోకం)

మానవుడు శ్రుతులందు చెప్పబడిన ధర్మము ననుష్ఠిస్తూ ఇహలోకంబున సుఖమును పరలోకంబున మోక్షమును నొందును.

స్వర్గలోకం, పూర్వజన్మ- ఈ రెండింటి పునాదుల మీదనే పురోహిత వర్గం ఈ అధర్మ శాసనాలను ధర్మాలుగా బోధించగలిగింది.

శూద్రుడనర్హుడు

చాతుర్వార్ణాల్లో ఉపనయన సంస్కారం మూడు వర్ణాలకే విధించబడి వారు ద్విజులైనారు. అయితే వాల్మీకి కాలానికి బ్రాహ్మణులే ద్విజులుగా లెక్కించబడి మిగిలిన వర్ణాలు త్రోసివేయబడినాయి.

In the time of Vaalmiki only the Brahmins were 'dwijas or twice born. Kshatriyas and Vaisyas must have acquired that status in subsequent ages (My studies in Ramayana chapter X Case - P.H.Gupta)

వైదిక కాలము నుండి శూద్రులకు కర్మకాండలో భాగం లేకుండా చేశారు. పౌరోహిత్యం వీరికి చేయరాదన్నారు. శూద్రులకు పురోహితుడైనవాడు.

తన పంక్తియందు గూర్చున్న ఎంతమంది బ్రాహ్మణులను తన అంగములతో తాకునో, అతడు దాతకు అంతమందికి భోజనమిడిన ఫలమును పోగొట్టును.

అంతేగాక చాకలై, మంగలై, కుమ్మరై, మాలికుడై, హాలికుడై, సాచికుడై వేయేల సమస్త వృత్తులనాశ్రయించి తన శ్రమశక్తితో జాతి జీవనానికే పట్టుగొమ్మయైన శూద్రుడు దానమియ్య పనికిరాడట – బలవంతంగా యజ్ఞ యాగాదులకు వారి సంపద కొల్ల గొట్టవచ్చునట

చరిత్రనొక్కసారి అవలోకిస్తే ఎందరు శూద్రరాజుల నాశ్రయించి బ్రాహ్మణులు పొట్ట పోసుకొన్నారు. ఈనాటికి శూద్రుల దానాలతోనే కదా వీరు జీవిస్తుంది. శూద్రుల దానం గైకొన్న వాడికి బ్రాహ్మణత్వమే మాసిపోతే ఈవేళ బ్రాహ్మణ వ్యవస్థే లేదని చెప్పాలి.

వేదవేత్తయగు విప్రుడైనను ఈ శూద్రయాజనుకునికడ నుండి అశచే దానమును గైకొనెనేని, కానిc మంటికుండ నీటిలో పడి కరిగినట్లు నశించునట.

గర్భాదానం, పుంసవనం, సీమంతోన్నయనం, నామకరణం, అన్న ప్రాసనం మొదలగు సంస్కార కర్మల పేరుతో శూద్ర రాజుల దగ్గర, జమిందారుల దగ్గర సమస్త దానాలు స్వీకరించినది ఉత్తమ బ్రాహ్మణులే కదా ఈ వేళ బ్రాహ్మణ కులంలో అధికులు. దీనిని బట్టి బ్రాహ్మణ బిరుదు తగిలించుకొన్న వారు తప్ప బ్రాహ్మణులు ఈ రోజున లేరు. అయినా ఊరూరికి బ్రాహ్మణ సంఘాలున్నాయి. బ్రాహ్మణ హోటళ్లున్నాయి. బ్రాహ్మణ వీధులున్నాయి. స్మృతుల్లో చెప్పిన బ్రాహ్మణత్వం మాత్రం

6. యావతస్సం స్పృ శేదం గైర్రాహణాశ్శూద్రయాజకః
తావతాం నభవేద్దాతుః ఫలందానస్య పౌర్విక‌మ్?

7. వేదవిచ్చాపి విప్రోస్య లోభాత్భుత్వా ప్రతిగ్రహమ్
వినాశం ప్రజతిక్షి ప్రమామ ప్రాతమివాంభసి?

నిజానికి మనుస్మృతిని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మేధావి అంబేద్కర్ భారతదేశ చరిత్రను, సంస్కృతిని, రాజకీయ విధానాలను హేతువాద దృక్పథంతో పరిశీలించారు. కుల నిర్మూలనా ఉద్యమాన్ని ఈ అధ్యయనం నుండే శక్తివంతంగా నడిపారు. కులం పునాదుల నుండి ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు అనే సూక్తి ఈయన నుండే పుట్టింది. ఆయన ఈ విషయం పై జాతీయ నాయకులైన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్థార్ వల్లభాయి పటేల్ వీరందరిని కూడా ఆయన నిశితంగా పరీక్షించారు. వీరెవరూ విముక్తి దాతలు కాదు. వీరిలో కులతత్వం, వర్ణతత్వం దాగివున్నాయి అని చెప్పారు. అంబేద్కర్‌ది శాస్త్రీయ దృష్టి, ఆయన 'వాట్ కాంగ్రెస్ అండ్ గాంధీ హావ్ డన్ ఇన్ అన్‌టచ్‌బుల్' అనే గ్రంథంలో భారత రాజకీయాల నిజ స్వరూపాన్ని బయటపెట్టారు. ఆయన ఈ అధ్యయాల నుండే దళితులకు ఆత్మగౌరవ ప్రబోధాలు ఇలా చేశారు.

మీ బానిసత్వాన్ని మీరే నిర్మూలించుకోవాలి. దాని నిర్మూలనకు దైవం మీదగాని, అతీంద్రియ శక్తులున్న మనిషిపైగాని, ఆధారపడవద్దు. మీ విముక్తి రాజ్యాధికారంలోనే ఉంది గాని, తీర్థయాత్రల వల్లగాని, ఉపవాసాలవల్లగాని సాధ్యం కాదు. మత గ్రంథాలపట్ల భక్తి ప్రపత్తులున్నంత మాత్రాన బానిసత్వం నుండి, లేమి ఉపవాసాదుల్ని అవలంభిస్తూనే ఉన్నారు. కాని మీ జీవితాల్లోకి ఎలాంటి ఉపశమనం గాని, మార్పుగాని

రాలేదు. మీ తాతముత్తాతలవలె మీరును చినిగిన బట్టల్ని ధరిస్తున్నారు. వారి వలె మీరును పారవేయబడ్డ ఎంగిలి మెతుకులపై ఆధారపడి జీవిస్తున్నారు. వారివలె మీరును మురికివాడల్లో ఉన్న గుడిసెల్లోనే జీవించి మరణిస్తున్నారు. వారివలె మీరును భయంకరమైన రోగాలకు గురి అవుతున్నారు. మత సంబంధమైన ఉపవాసాలు, జపతపాలు మిమ్మల్ని ఆకలి నుండి రక్షించలేవు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ దళితుల, బహుజనుల, స్త్రీల బానిస సంకెళ్ళు తెగగొట్టిన యోధుడు ఆ క్రమం నుండే ఆయన భారత రాజ్యాంగాన్ని రచించారు. ఈనాడు విస్తృతమవుతున్న హిందు సామ్రాజ్యవాదాన్ని గాని మనం ఎదిరించాలంటే ప్రత్యామ్నాయాలు రూపొందించుకోవాలంటే అంబేద్కర్ బౌద్ధ తత్వమే మనకు వెలుగు బాట. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న బౌద్ధ పునరుజ్జీవనోద్యమానికి నాగపూర్‌లో ప్రారంభించారు. అది ప్రపంచ విముక్తి పోరాటంగా ముందుకు వచ్చింది. బుద్ధిజంలో వున్న కరుణ, ప్రేమ, ప్రజ్ఞలను ఆయన ప్రపంచానికి చాటారు.

1954 డిసెంబరులో ప్రపంచ బౌద్ధ సదస్సుకు ఆయన రంగూన్ వెళ్లారు ఆయన ఆ సభలో చేసిన ప్రసంగం ప్రపంచ దర్శనంగా మారింది. అటువంటి ఉన్నతమైన వేదికను హిందువులు డా॥ బి. ఆర్. అంబేద్కర్‌కు ఎప్పుడైనా ఇచ్చారా? సాధ్యమా? జాక్ పాక్ తోడక్ మండల్ వారు అంబేద్కర్ ఉపన్యాసం నిరాకరించడం మనకు గుర్తున్న విషయమే కదా! రంగూన్‌లో ఆయన మాట్లాడుతున్న కొద్దీ ఆయన ముఖం కాంతివంత మయ్యింది. ఆయన మాట్లాడబోయే ముందు ఆయన చెక్కిళ్ళు మీద ఆనందభాష్పాలు రాలాయి. ఆయన ఉపన్యాసం విజ్ఞానవంతమైనదీ, విషయు సంపన్నమైనదీ, తాత్వికపూర్ణమైనదే కాకుండా మానవ మస్తిష్కాన్ని

ఆవిష్కరించేదిగా వుంది.

బుద్ధుని యొక్క ఆలోచనలని, ఉద్యమాన్ని, వివేకాన్ని మేల్కొలిపే భావజాలాన్ని అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి అర్థమయ్యే భాషలో నివేదించారు. బౌద్ధం ప్రపంచానికి ప్రేమను పంచింది. మానవతా వికాసాన్ని కలిగించింది. మనోనేత్రాలను తెరిపించింది. అంబేద్కర్ అటువంటి బౌద్ధ ప్రవక్తగా ఆ సమావేశం నూతన వెలుగుల్ని విరజిమ్మింది. బర్మా, శ్రీలంక నుండి వచ్చిన ప్రతినిధులు మరియు ప్రపంచవ్యాప్తంగా హాజరైన బౌద్ధవాదులు అంబేద్కర్ బోధలో సుచేతనులయ్యారు.

ఆయన ఆధునిక యుగంలో బౌద్ధ ధమ్మాన్ని ఎంతగానో పరిశీలించారు. బౌద్ధంలోని చిక్కుముడులను ఆయన విప్పదీసి సూత్రాలుగా వ్రాస్తూ వెళ్ళారు. ముఖ్యంగా ఆయన వైదిక భావజాలాన్ని బౌద్ధం ఎలా నిరాకరించిందో అనేక చోట్ల స్పష్టపరిచారు. బుద్ధుని ప్రతిపాదనలు, విశ్లేషణలు, సూత్రాలు ప్రజలకర్థమయ్యే విధంగా సులభంగా ఉండేవి. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ తన 'బుద్ధ అండ్ ధమ్మ'లో ఇలా వివరించారు.

"బుద్ధుడు తన ధర్మాన్ని ప్రచారం చేస్తుండిన కాలంలో వేదాంతమనే తాత్విక ధోరణి కూడా ప్రచారంలో ఉండేది.

ఈ సిద్ధాంతానికి సంబంధించిన సూత్రాలు పరిమితమై చాలా సులభ ధోరణిలో వుండేవి. ఈ సమస్త విశ్వాంతరాళానికి బ్రహ్మపేరుతో సర్వవ్యాప్తమైన ఒక సామాన్య సూత్రం వుంది. అది 'బ్రహ్మ సత్యం'.

ఆ బ్రహ్మ ప్రతి ఒక్కరి ఆత్మలో అంతర్లీనమై ఉన్నాడనేది ఆ వేదాంతంలో మొదటి సూత్రం.

వ్యక్తి ఆత్మ బ్రహ్మలో లీనమైపోవడం ద్వారానే ముక్తి లభిస్తుందన్నది రెండవసూత్రం. జీవాత్మలోనే పరమాత్మ ఉన్నాడని విశ్వసించడం ద్వారానే జీవాత్మ పరమాత్మలో లీనం కాగలడనేది ఆ సిద్ధాంత సారం.

జీవాత్మ పరమాత్మలో లీనం కావలెనంటే సంసారిక బంధనాలను విడనాడాలి. వేదాంత సిద్ధాంతమిలా ఉంటుంది.

బుద్ధుడు ఈ సిద్ధాంతాన్ని ఏమాత్రం గౌరవించలేదు. ఇది కేవలం ఊహాజనితమైందనీ అందులో వాస్తవికతకు ఏమాత్రం తావులేదని బుద్ధుడు త్రోసిపుచ్చాడు.

భరద్వాజుడు, వశిష్ఠుడు అనే ఇరువురు బ్రాహ్మణులతో తాను జరిపిన సంవాదంలో ఈ సిద్ధాంతంపై స్పష్టమైన వివరణ మనకు లభిస్తుంది.

ఒకానొక వాదాన్ని వాస్తవమని నమ్మేందుకు సహేతుకమైన ఋజువు కావాలి. ఋజువులను ప్రత్యక్షంగానో లేక తత్వ విచారణ ద్వారానో మనం గ్రహించవచ్చు. ''బ్రహ్మ అనేవాడిని చూచిన వారెవరైనా ఉన్నారా? మీలో ఎవరైనా చూశారా? బ్రహ్మతో మీరెవరైనా మాట్లాడారా? పోనీ బ్రహ్మ ఉనికిని గురించి మీకు ఏ ఆధారమైనా ఉన్నదా?' అంటూ ఆ ఇరువురినీ ప్రశ్నించాడు. అందుకు వశిష్ఠుడు 'లేదని' సమాధానమిచ్చాడు. అలాంటప్పుడు బ్రహ్మంటూ ఒకడున్నాడని చెప్పేందుకు ఆధారమేమిటని' బుద్ధుడు ప్రశ్నించినపుడు అందుకు వారి నుండి ఎలాంటి సమాధానము లభించలేదు.

మన కంటికి కనిపించక పోయినప్పటికినీ బ్రహ్మ ఉన్నాడనీ మన కంటికి కనిపించనంతటి సూక్ష్మరూపంలో ఉన్నాడనీ వాదించే వారున్నారు. నిరాధారమైన ఈ వాదనకు మనమెలాంటి ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరంలేదు.

అయితే వాదనా సౌలభ్యంకోసం మన కంటికి కనిపించక పోయినప్పటికినీ బ్రహ్మ అనే వాడున్నాడని కూడా అనుకుందాము. 'విద్యుచ్ఛక్తి మన కంటికి కనిపించదుకదా. అలాగే బ్రహ్మ అనే వాడున్నాడని కూడా అనుకుందాము. అయితే అనుకోవడంతోనే సరిపోదు. **మనకు కనిపించకపోయినా దాని క్రియను మనం తెలుసుకోగలిగి ఉండాలి. అప్పుడే దాన్ని నమ్మగలుగుతాం. మనకు కనిపించనిది, ఏదో ఒక దృశ్యరూపాంతరంలో లభించాలి. లేకపోతే వాస్తవమని నమ్మడానికి వీలులేదు. విద్యుచ్ఛక్తి అనేది మనకు కనిపించకపోయినప్పటికీ దాని ద్వారా ఎన్నో పనులు మనం చేయగలుగుతున్నాము. కనుక విద్యుత్తనేది ఉన్నదని నమ్మేందుకు ఇంతకంటే ఆధారమేమి కావాలి?**

అయితే మనకు కనిపించని ఈ బ్రహ్మ ఏక్రియ చూపగలుగుతున్నాడు? పోనీ మనకు కనిపించని క్రియలనైనా తాను సృష్టించగలుగుతున్నాడా? ఈ వాదానికి వారినుండి సమాధానంలేదు.

అంబేద్కర్ గొప్ప తాత్విక జిజ్ఞాసతోనే బౌద్ధాన్ని ఎదుర్కోగలిగాడు. ఆయన తత్వశాస్త్ర జ్ఞానం అపారమైంది. దళిత బహుజనులకు, మేధావులకు, ఆలోచనాపరులకు నవయాన బౌద్ధాన్ని బోధించారు. అందుకనే అప్పటి నుండి అంబేద్కర్ నవయాన బౌద్ధుడయ్యారు. ప్రపంచంలోనే అత్యున్నత గ్రంథాల్లో ఆయన కుల నిర్మూలన, 'బుద్ధా అండ్ దమ్మ' గొప్ప గ్రంథం. ఆయన నవయాన బౌద్ధం గురించి ప్రపంచమంతా పరిశోధనలు చేస్తూ వుంది. ఆయన 'బుద్ధా అండ్ దమ్మ' ఎంత గొప్ప గ్రంథమో టి.ఎస్.విల్కిన్‌సన్, ఇలా విశ్లేషిస్తున్నారు.

డా॥ అంబేద్కర్ దృష్టిలో బౌద్ధం యొక్క సారాంశము, బౌద్ధమతాన్ని తాను స్వీకరించడానికి గల కారణాలేమిటో పైన వివరించడం జరిగింది.

ఇప్పుడు నవయాన బౌద్ధానికి పునాదిలా ఉండగల తాను రూపొందించిన 'బుద్ధ అండ్ హిజ్ ధమ్మ' గ్రంథాన్ని గురించి చూద్దాం. డా॥ అంబేద్కర్ తలపెట్టాలనుకున్న మూడు ప్రధాన కార్యక్రమాలను గురించి పైన ప్రస్తావించడం జరిగింది. అందులో మొదటిది బౌద్ధమత గ్రంథం (Buddhist Bible) తయారు చేయడం. డా॥ అంబేద్కర్ వ్రాసిన 'బుద్ధ అండ్ హిజ్ ధమ్మ' ఈ సంకల్పాన్ని అమోఘంగా నెరవేర్చిందని నవయాన బౌద్ధులు పూర్తిగా అంగీకరించారు. 'ఎంతో ప్రతిభా పాటవాలతో, శైలి సారాంశము సంతరించుకున్న ఈ గ్రంథము అన్ని శాఖలవారితో సహా బౌద్ధ ప్రపంచానికే ఆమోదయోగ్యంగా ఉండగలదు'.

భారతదేశంలో గల ప్రధాన బౌద్ధ పత్రిక అయిన 'మహాబోధి' బర్మాదేశపు 'ది లైట్ ఆఫ్ ధమ్మ' పత్రికపై ఉద్దేశంతో పూర్తిగా ఏకీభవించలేదు. సాంప్రదాయ బౌద్ధ సాహిత్యాన్ని డా॥ అంబేద్కర్ తగినంతగా సంప్రదించలేదన్న వాదన వినిపించారు. కాని అసాధ్యం కాకపోయినా, సనాతన సాంప్రదాయ అధీకృత బౌద్ధ సాహిత్యానికి ఇది విరుద్ధమని తేల్చి చెప్పడం చాలా కష్టసాధ్యమైన పని అన్నది కూడా ఒక సమస్యే. అందుకే ఈ గ్రంథం గురించి చెప్పినపుడు 'బుద్ధుడు అతని ధమ్మ' గురించి అంబేద్కర్ చెప్పినది అని మాత్రం పేర్కొనడం జరిగింది.

డా॥ అంబేద్కర్ తన ఆశయాలను దృష్టిలో పెట్టుకొని ఈ బుద్ధిస్టు బైబిల్‌ను రూపొందించినట్లు కనిపిస్తుంది. ఈ గ్రంథంలోని పుస్తకం IV భాగం II, అంకం V లో చెప్పబడిన ఈ వాక్యాలు చూస్తే అవి డా॥ అంబేద్కర్ చెప్పిన వాఖ్యానాలని తెలియబడును.

11. బౌద్ధ అధీకృత సాహిత్యంలో చెప్పబడినది బుద్ధుడు చెప్పినదే అని అంగీకరించడంలో జాగ్రత్తపడాలి.

12. ఎలాగైన దానిని కనుగొనటానికి ఒక పరీక్ష వుంది.

13. ఏ విషయమైనా గట్టిగా చెప్పబడితే అది హేతుబద్ధంగా, న్యాయబద్ధంగా లేకపోతే అది బుద్ధుడు చెప్పినది కాదు. చెప్పబడిన ఏవిషయమైనా హేతుబద్ధంగా, న్యాయబద్ధంగా ఉన్నట్లయితే సాధారణంగా అది బుద్ధుడు చెప్పినదిగా గ్రహించవచ్చును.

14. రెండవది ఏమంటే, మానవ క్షేమానికి నిరుపయోగమైన ఎటువంటి చర్చనైనా చేయటానికి బుద్ధుడు నిరాకరించేవాడు. మానవ సంక్షేమానికి సంబంధించ నటువంటి ఏవిషయమైనా బుద్ధుని మాటగా చెప్పబడితే దాన్ని అంగీకరించరాదు.

15. ఇంకా మూడవ పరీక్ష కూడా వుంది. బుద్ధుడు జ్ఞానాన్ని రెండు తరహాలుగా విభజించాడు. ఒకటి నిర్ద్వందంగా చెప్పగల విషయం. రెండవది నిర్దిష్టంగా చెప్పడానికి వీలుపడనిది. మొదటి తరహాలోకి వచ్చిన వాటిని బుద్ధుడు కచ్చితంగా చెప్పినవిగా పరిగణించవచ్చు. రెండవ తరహాలోకి వచ్చినవి బుద్ధుడు కేవలం ప్రయోగాత్మకంగా చెప్పిన విషయాలుగా మాత్రమే గ్రహించాలి.

16. బుద్ధుడు చెప్పిన బోధన అవునా కాదా అన్న విషయం నిర్ణయించుకునే ముందు పైన చెప్పిన జాగ్రత్తలు పాటించడం అవసరం.

ఎవరైనా పైన చెప్పిన విషయాలతో అంగీకరిస్తే డా॥ అంబేద్కర్ గ్రంథాన్ని బుద్ధిస్టు బైబిలుగా గ్రహించవచ్చు. కాని పైన పేర్కొన్న ప్రమాణాలు బౌద్ధ శాస్త్రాల మీదగాని చరిత్రాత్మక పరిశీలనపైగాని ఆధారపడి చెప్పబడినవి కావు.

డా॥ అంబేద్కర్ రచించిన 'బుద్ధ అండ్ హిజ్ ధమ్మ' గ్రంథం ఎనిమిది పుస్తకాలుగా వాటిని మరలా వివిధ భాగాలుగా, అంఖాలుగా, వాక్యాలుగా పేర్చి వ్రాయడం జరిగింది. ఈ గ్రంథానికి డా॥ అంబేద్కర్ మొదట చేయదలచిన నామకరణం 'బుద్ధ అండ్ హిజ్ గోష్పల్'. గోష్పల్ అంటే 'సువార్త' మనిషి స్వప్రయత్నంతో తనను తాను ఉద్ధరించుకోమని, స్వార్థ పరిధులను జయించి తన దృక్పథాన్ని విశాల పరచుకోమని చెప్పిన ఈ గ్రంథం నిజంగా ఒక సువార్తగానే వుంది.

డా॥ అంబేద్కర్ అందించిన ఈ గ్రంథం బుద్ధుని జీవిత చరిత్రను, అతని బోధనల గురించి సారాంశ వివుళీకరణగా ఉంటూ, ఆ గ్రంథంలో ఏర్పరచిన అధ్యాయాలు అంఖాలు, వాక్యాలు, బౌద్ధుల అనుదిన పఠనకు వారం వారం జరుపుకోగల సమావేశాలకు అనుకూలంగా వుంది.

ఈ గ్రంథంలోని పుటలలో చాలా వరకు డా॥ అంబేద్కర్ యొక్క సామాజిక తపన, కమ్యూనిస్టులు అనుసరించే హింసాత్మక ప్రబోధనలకు వ్యతిరేకత కన్పిస్తుంది. ఈ గ్రంథంలోని సామాజిక తపన వర్తమాన పరివర్తనా క్రమంలో గొప్పగా దోహదపడగలదు. ఈ గ్రంథం ప్రాంతీయ భాషలలో అందుబాటు అయినప్పుడు, అసంఖ్యాకజనం బౌద్ధాన్ని స్వీకరించిన వారికి బుద్ధ భగవానుడు సర్వోత్తమ వికాసమాన బోధకుడుగా గోచరించక మానడు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం బౌద్ధ సూత్రాలతో నిర్మించబడింది అనేది సత్యం. ఇప్పుడు మనందరి కర్తవ్యం డా॥ బి.ఆర్.అంబేద్కర్ యొక్క ఆలోచనలు, సిద్ధాంతాలు, బోధనలు, ఉపన్యాసాలు, దినచర్య, బౌద్ధ సాంస్కృతిక విప్లవమార్గం భారతదేశ పుననిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం గాను సమకాలిన దర్శినం గాను

స్వీకరించాలి. ఆయన జన్మదినం రోజు అనగా 134వ జయంతికి పునరంకితం అవ్వవలసిన బాధ్యతను స్వీకరిద్దాము. ఆ క్రమంలో సాగిపోదాము....

మహాకవి, అభినవ అంబేడ్కర్

డా॥ కత్తి పద్మారావు

01-04-2025

లుంబిని వనం,
అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్,
అంబేద్కర్ కాలనీ,
పొన్నూరు పోస్ట్,
గుంటూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

ఫోన్ : 9849741695

PROFILE



Dr Katti Padma Rao was awarded "Doctor of Letters" by Acharya Nagarjuna Universtity . Dr. Katti Padmarao is a unique and multi-dimensional personality. He is an embodiment and exemplification for alternative history, literature, culture, religion and philosophy. His contribution in popularising the usage of the term 'Dalit' on the lines of Dalit writers and social Reformers of Maharashtra, and in creating ideological umbrella of the depressed classes under the term 'Dalit' where the minute social, political and religious differences are submerged, is historical. He is central and instrumental in creating social consciousness and fighting against the inhuman atrocities perpetrated on Dalits in a democratic way.

Dr Katti Padmarao began his career as an academician, a lecturer in Telugu PBN College, Ponnur in the year 1975. He went on to serve as lecturer in Sanskrit, Telugu and worked as a Vice-Principle in Bhavan Narayana Sanskrit College, Ponnur. He has formed Andhra Pradesh rationalist association in 1976. He has found Andhra Pradesh Dalit Maha Sabha in 1985 and has been its General Secretary since its inception. He has formed all India Dalit research wing in 1998.

His Contribution to Telugu Literature can be regarded as one of the best in the modern day literature. He is one of the ones that affect us every day is his contribution to the Telugu language. Through his scholarly work he has bought out many new words of Telugu Language that are being buried under the soil with the influence of English in the society. His works stand as a cultural heritage of Telugu Literature.


Till date he has authored 70 critical and analytical scholarly works in different fields. He works focus on History, Philosophy, Anthology, Social Movements, Telugu Literature and Personality Development. His books like Caste and Alternative Culture, Dalitula Charitra (in 5 volumes), Kulam Punadhulu, Women in Patriarchal India, Ambedkar, Marx, Phule, Ambedkar Budha, Ambedkar Tatwasastram have created high voltage socio literary consciousness among the simple people and scholars.

He is influential in moulding the thinking and careers of the students and scholars in all universities of AP and India. His analytical, critical and research oriented perception is paramount and it is beyond several disciplines of knowledge. He has delivered key note

addresses on significant socio literary aspects in all the universities of AP and India. The very evolution, consolidation and continuation of Dalit literature is due to his significant contribution. To many of the contemporary Dalit writers and poets like Madduri Nagesh Babu, Sikha Mani, Endluri Sudhakar, Paidi Terash Babu, Koi Koteswara Rao, Ratnakar, Kanakaiah, Sudhakar, swaroopa Rani, Googu Shyamala etc., he is the perennial and perpetual source of inspiration.

His scholarly excellence has received international reception. He has visited 20 countries and has delivered inspiring lecturers on the issues of social importance. He has attended 1st Dalit world conference organized in Kaulalampur in 1998 and delivered a theoretical lecture of Ambedkarism. He has presented a paper in United Kingdom in the birthday celebrations of Ambedkar organized by Federation of Ambedkarite and Buddhist organizations in the House of Common Hall, London. He has participated in the world Dalit conference organized by the United Nations in Durban in South Africa.

His self-less socio literary sacrifices are recognized by the institutions of government and several philanthropic organizations. In 1992 Ambedkar Award was bestowed on him. In 2003 Cinare Sahiti Puraskar is showered on him by Sri Narayana Reddy Kalapeetam. In 2005 he is recognized with Avantha Soma Sundaram Sahithi trust Award. January 2006 he is acknowledged with Andhra Saraswatha Parishat award by the then Governor of AP Sri. Susheel Kumar Shindey. In July 2006 he is recognized with Potti Sri Ramulu Telugu University award for poetry. In September 2006 he is recognized with Boyi Bheemanna trust award from present Honourable Chief Minister Dr. Y. S. Raja Sekhar Reddy. As recognition to his historical contribution to Dalit literature and Social Justice for Downtrodden Acharya Nagarjuna University has conferred Honorary Doctorate on 3-8.2007.



డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
ప్రొ. జి. రాం రెడ్డి మార్గ్, రోడ్డు నెం. 46, జూబ్లీహిల్స్
హైదరాబాద్ - 500 033, తెలంగాణ